ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకటితము — సంఖ్య. ౨౭

శ్రీరస్తు

రసాభరణము

ఇది

అనంతామాత్యకృతము

(పరిషత్పత్రికనుండి పునర్ముద్రితము)

కాకినాడ :

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచేఁ బ్రకటింపఁబడినది.

కాకినాడముద్రాక్షరశాల.

1931

వెల రు ౦-౮-౦.

ఓమ్.

భూమిక.

౧

తిక్కన కొమరుఁ డగు ననంతామాత్యుఁ డీ రసాభరణమును రచించె నని యిందుఁ గల గద్యమునఁ గలదు. ఈ గ్రంథమునకుఁ దుదఁ గల "జా నొందర్క శకవర్షముల్" అను పద్యమును బట్టి లెక్కించుచో నితఁడు రసాభర ణమును క్రీ. శ. ౧౪౩౫ జనవరిలో దేవాంకిత మొనర్చినటుల నిర్ధారింప నగును. ఈవిషయమును బట్టి యీతనికాలమును నెల్లరును నిర్ణయించు కొనఁగలరు.

ఇతని తండ్రి తిక్కన భారతమును జెప్పిన కొట్టరువు తిక్కయజ్వ కాఁడు. ఈసంగతి నీతఁడు రచించిన భోజరాజీయమునఁ దనకు ముత్తాత యైన బయ్యా నమంత్రిని వర్ణించిన పద్యము వలన స్పష్టపడును. ఆపద్య మిది:—

క్షితిఁ గ్రతుకర్తృతామహిమఁ జేకొని పంచమవేదమైన భా
రతముఁ దెనుంగుబాస నభిరామముగా రచియించి నట్టియు
న్నతచరితుండు తిక్కకవినాయకుఁ డాదట మెచ్చ భవ్య భా
రతి యనఁ బేరుఁ గన్న కవిరత్నము బయ్యనమంత్రి యల్పుఁడే.

ఈ గ్రంథకర్త కొండిన్య గోత్రుఁడు. ఇతని ముత్తాత కవిబ్రహ్మ యగు తిక్కన వలన భవ్యభారతి యనిపించుకొనియెను. ఈ బయ్యనకుఁ బినతండ్రి యగు త్రిపురాంతకుని కుమారులలో నొకఁడగు తిక్కన "ప్రశస్తసాహిత్యుఁడ"ని భోజరాజీయముననే తెలుపఁబడినది. తన యన్నదమ్ములను గూర్చి తెలుపు నీ పద్యమునఁ దన తమ్ముఁడు చిట్టనసత్కవి యని తెలిపినాఁడు గ్రంథకర్త.

భూనుత కీర్తి ముమ్మడివిభుండు మదగ్రజుఁ డేను వైష్ణవ
ధ్యానసమాహితాత్ముఁడ ననంతసమాఖ్యుఁడ నాదు తమ్ము ల
జ్ఞానవిదూరు లక్కనయు, సత్కవి చిట్టనయున్, వివేకవి
ద్యానిధి రామచంద్రుఁడు, నుదారుఁడు లక్ష్మణ నామధేయుఁడున్.

వీనిని బట్టి చూడఁగా వీరి వంశము కవితావంశ మనఁ దగి యున్నది. ఇట్టివంశమున జనించినవాఁ డగుటనే యితఁడు పద్యరచనకుఁ బ్రథమ సోపాన

మగు నొక ఛందోగ్రంథమును, కవితకుఁ బ్రాణ మనఁ దగు రసము స్వరూప మును వెల్లడించుటకై రసాభరణమును గూడ రచించినాఁడు.

ఇతఁడు తా నాఱువేలనియోగి బ్రాహ్మణవంశమువాఁడ నని సగర్వ ముగా నీక్రిందివిధమునఁ జెప్పికొనినాఁడు.

"ఈ యార్వేల నొక్కొక్కఁడు, వేయిండ్లకు మొదలుగాఁగ వెలయుదు రని కాదే యాఱువేల పేరిడి, రీ యన్వయమునకు నేమ్య మెఱిఁగిన పెద్దల్"

ఇతఁడు కృష్ణాతీరమువాఁడు. తండ్రి "శ్రీకాకుళంబున కొండయఁ డైన యంధ్రవల్లభ హరిసేవనలరుచుండు" వాఁ డని వర్ణింపఁ బడినది. రసా భరణము ధ్రువపురీశున కంకితము చేయఁబడిన దని కవి తెల్పుచున్నాఁడు. ఈధ్రువపురి ప్రస్తుతము గుంటూరుమండలమునఁ గృష్ణాతీరప్రాంతమునఁ గల ధూళిపూడి యను గ్రామమా యని యూహ పొడముచున్నది.

భారతకవియగు తిక్కయజ్వకు శిష్యుఁడును దిక్కనయను వాని పుత్రుఁ డు నగు మారనయు నితనివంశ్యుఁ డేమో యని సందేహము పొడముట కవ కాశము గన్పట్టుచున్నది. తిక్కయజ్వచే భవ్యభారతి యను బిరుదము నందిన బయ్యనమంత్రికిఁ బినతండ్రియగు త్రిపురాంతకుని యారుగురు కొమరులలోఁ జివరవాఁడు ప్రశస్తసాహిత్యుఁడు తిక్కన కలఁడు వానికి సమకాలికుఁడే తిక్క యజ్వ. ఆతిక్కనకుమారుఁడు విద్యాభ్యాసము చేయువాఁడై కవితాసామ్రాజ్య పట్టభద్రుఁడైన తిక్కనను శుశ్రూషఁజేసినాఁడన నూహకు లోపముండదు. కాని, యిందలి యథార్థమును బెద్దలు నిర్ణయింతురుగాత మని యీప్రస్తుతముగాని విచారణ నింతతో వదలుచున్నాను.

ఇప్పటికిఁ గవిని గూర్చి మనకుఁ దెలిసిన చరిత్రాంశములు:—ఇతఁడు కౌండిన్యగోత్రుఁడగు నియోగి; కృష్ణాతీరవాసి; విద్వత్త్వవంశమువాఁడు; భోజ రాజీయ మను ప్రబంధమును, ఛందోదర్పణ మను లక్షణగ్రంథమును, రసా భరణ మను కావ్యలక్షణగ్రంథమును జెప్పినాఁడు; క్రీ. శ. ౧౪౩౫ ప్రాంత మున నున్నవాఁడు.

౨

తెనుఁగు బాసను గావ్యము లక్షణము లాదిగాఁ గల వానిని విచారిం చు సాహిత్యశాస్త్రము లతిస్వల్పముగా నున్నవి. ఇప్పటికి వెల్లడి యైన వానిలో రసాభరణమే ప్రాచీన మనఁదగి యున్నది. ఈ కవి తన భోజరాజీయ

మునఁ "గావ్యంయశసేఽర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే సద్యఃపరనిర్వృతయే కాంతాసమ్మితతయోపదేశయుజే" యను మమ్మటాచార్యుఁడు నుడివిన కావ్యప్రయోజనమునే,

"సకలవిద్యలయందుఁ జర్పింపఁగవిత యుత్కృష్టమండ్రది నిత్యకీర్తిఁ గొఱకు, నర్థాప్తిఁ గొఱకు, నా వ్యవహారలక్షణం బెఱింగెడుకొఱకు, ననేకవిధములగు నమంగళముల హరియించుకొఱకు, నుచిత నిత్యసౌఖ్య సంసిద్ధిఁ గొఱకు, నొనరఁ గాంతాసమ్మితోపదేశమ్మునఁ బ్రీతిమై హితమాచరించుకొఱకు, నయ్యెఁగాన......"

అని నుడివినాఁడు. సాహిత్యశాస్త్రగ్రంథములను బరిశీలింపఁ గావ్యమున కాత్మ రసమని మొదట నొడివినవాఁడు క్రీ.శ. ౧౩౫౦ ప్రాంతమున భారతభూమి నలంకరించిన సాహిత్యదర్పణకారుఁడైన విశ్వనాథకవిరాజే. వారి మతమున కనువుగ రసాభరణము దెనుఁగున వ్రాసిన యనంతామాత్యుఁడు విశ్వనాథుని దర్పణమును మమ్మటుని కావ్యప్రకాశమును గూడ మేలవించి యెందే విషయము ప్రశస్తమైనదో దాని నెల్ల గ్రహించినాఁ డనవచ్చును.

ఇంతియ కాదు. ఇంకొక యూహము పొడమ వచ్చును. ఇతఁడు కేవలము రసమును గూర్చియే యీ గ్రంథమును వ్రాయుట వలనను, తక్కిన గుణ, దోష, ధ్వన్యలంకారాదులను వివరింపక పోవుటచేతను దృశ్యకావ్యప్రశంసయే మనమునం దిడికొనినాఁడేమో యనవచ్చును. రసము నాట్యమునకు ముఖ్యముగా సంబంధించినది గాని శ్రవ్యకావ్యములకు ముఖ్యము కాదని పలువుర పూర్వాలంకారికుల మతమునదియే యీ కవికిని నచ్చినదేమో. కావ్యకౌతుకమునఁ 'ప్రయోగత్వమనాపన్నే కావ్యే నాస్వాదసంభవః' అని యున్నదని యభినవగుప్తుఁడు చెప్పి "కావ్యం తావన్ముఖ్యతో దశరూపాత్మకమేవ... నాట్యే ఏవ రసాః నలోకే। కావ్యం చ నాట్యమేవ।" యని తన యభిప్రాయమును నుడివి "నానాభావాభివ్యంజితాన్ వాగఙ్గసత్త్వోపేతాన్ స్థాయిభావానాస్వాదయన్తి సుమనసః ప్రేక్షకాః హర్షాదీంశ్చాధిగచ్ఛన్తి, తస్మాన్నాట్యరసా ఇత్యభివ్యాఖ్యాస్యామః" యను భరతాచార్యుని వాక్యమును బ్రమాణీకరించెను. ఈభరతవాక్యమే యనంతామాత్యునకుఁ బ్రమాణమై యీ గ్రంథమును రచించుటకుఁ బురికొల్పినదేమో. ఈ యూహ కాదనుటకొక సందేహము కలుగవచ్చును:—ఇతఁడు నాట్యరసముల నెనిమిదింటినే తెలుపక

శాంతమును గూడ తెలిపినాఁడు గదా యని. ఈ విషయమున నాట్యాచార్యుఁడు పూర్వుల మతమును స్వమతానుకూలమనియే "ఏవం నవరసా దృష్టా నాట్యజ్ఞైర్లక్షణాన్వితాః" అని పేర్కొనెను గావున శాంతముతో నాట్యరసములు తొమ్మిదియని యనంతుని మతమునై యుండునన విప్రతిపత్తి యేమియుఁ గన్పింపదు. ఇతఁడు భరతమును మనమున నిడికొని స్వగ్రంథమును వ్రాసెనా యను ప్రశ్న ముత్పన్నమగుట కేయవకాశము లేదు; కాని, రసాధిదేవతలను బేర్కొనునపుడు బ్రహ్మ యద్భుతరసమున కధిదైవ మని 'అద్భుతో బ్రహ్మదైవతః' అను భరతు వాక్యమునే గ్రహించెను గాని "అద్భుతో విస్మయస్థాయిభావో గంధర్వదైవతః" అను దర్పణకారాది వాక్యములను గ్రహింపమిచే నితఁడు భరతాచార్యు ననుసరించె ననవచ్చును. ఈ యూహను ద్రోసిపుచ్చుయుక్తి తెనుఁగున రూపకములు లేమియే యనవచ్చును. కాని, యిచట మా మనవి యొకటి కలదు. సంస్కృతము నందు వలెఁ దెనుఁగున లక్ష్యములనుగాఁ జూపుటకు దశరూపకములు, నుపరూపకములును బ్రస్తుత మలభ్యము లనుట నిజమే. ఐనను యక్షగానాదులను బరికించినచో రూపకోపరూపకము లొక కొన్ని మన తెనుంగు బాసను గూడఁ గల వని నిర్ధారింపనగును. ఆదృశ్యములను బండితులైన కవులు వ్రాసిరా యనఁ గూడదు. నారికేళపాకమున నజచరిత్రమును వ్రాసి రాజాస్థానములఁ బండితులతో వ్యాకరణాది శాస్త్రముల శాస్త్రార్థము లొనర్చి పెక్కు జయములు గొన్న మతుకుమల్లి నృసింహవిద్వత్కవి సుమారు వందయేండ్లలోఁగా నివసించినవాఁడు శ్రీకృష్ణజలక్రీడ లను నొక నాటకము నతిమృదుశైలిని రచించినాఁడు. కావున రూపకముల ధోరణుల కనువగు మార్గమున రసస్వరూపము నితఁడు తెలిపి యుండవచ్చును.

ఇఁక నొక్క యూహ. అనాది నుండియు నాట్యశాస్త్రము వేఱుగాను, శ్రవ్యకావ్యములకు సంబంధించి యలంకారశాస్త్ర మని వాడఁబడు సాహిత్యశాస్త్రము వేఱుగాను దర్పణ కారుని వఱకుఁ బరిగణింపఁబడినయవి. రూపకములకుఁ బ్రధాన మైనది రస మనియు, శ్రవ్యములకుఁ బ్రధాన మైనది ధ్వని యనియుఁ బలువురు చెప్పిరి. ఆధ్వనియందు భేద మగు నసంలక్ష్యక్రమ మను దానియందు రసాదులు పేర్కొనఁబడినవి. అందుచేతనే కావ్యప్రకాశము ధ్వన్యాలోకము మున్నగు గ్రంథములయందు రూపక ప్రకరణమే లేదు. రూపకములను దెలుపుటకు దశరూపకాది గ్రంథములును, నాయికాది భేదములను

తెలుపుటకు రసమంజరి ప్రభృతిగ్రంథములును వెలువడినవి. దర్పణకారుఁడు రసాత్మకమగు వాక్యము కావ్య మని తెలిపి రూపకములను గూర్చిన విషయమును గూడఁ దన గ్రంథమున వ్రాసినాఁడు. నాఁటి నుండియుఁ గూడ గంగానందాదులు రసమును గూర్చియే ప్రత్యేక గ్రంథములను వ్రాసినారు. మఱియు శారదాతనయాదులు భావప్రకాశాదులను కేవల రసవిషయ బోధకములను నిర్మించిరి. కనుక మన సాహిత్యశాస్త్రమున నాట్యమును గూర్చియు, నాయికాదులను గూర్చియు శ్రవ్యకావ్యములను గూర్చియు, రసభావాదులను గూర్చియుఁ బ్రత్యేక గ్రంథములు పెక్కులు వెలువడినవి. ఈ సమస్తవిషయ సంగ్రహమును గలవి యు దర్పణ, ప్రతాపరుద్రయశోభూషణాదులు, బయలు వెడలినవి. అట్టులనే తెనుఁగునఁగూడఁ గేవల రసమును గూర్చి యీ రసాభరణము వెలువడి యుండనగు.

ఈ పై విషయ మప్రస్తుత మని పలువురకుఁ దోఁపవచ్చును, ఒక దృష్టిని నిది ప్రస్తుతమే యని నా మనవి ఇట్టి గ్రంథము లనేకములు తెనుఁగున నొకప్పు డుండి కాలవశమున మన కప్రాప్తములై మరల నన్వేషణమున లభ్యములు కావచ్చు ననియు నీదృష్టితో వెదకుట యత్యవసర మనియు సహృదయులకుఁ దెలుపుటకే యింత వ్రాసితిమి.

౩

ఈ గ్రంథము స్వతంత్ర మైనదో లేక యేసంస్కృతగ్రంథమున కైనఁ బరివర్తనమో తెలియదు. మాతృక కన్పించువఱకు స్వతంత్రగ్రంథమే యిది యని యనుకొనవలెను.

దీనికి 'రసాలంకార'మను నొక పర్యాయనామము కూడఁ గలదని ప్రథమాశ్వాసాంతగద్యమునఁ దెలియఁ గలదు. ఆయాయి వ్యాఖ్యలందుఁ జేర్కొనఁబడు రసాలంకార మను సంస్కృతగ్రంథమున కిది తెనుఁగుసేఁత యేమో యని భ్రమను గొలుపుచున్నది. ఉదాహరణముగా నీవిషయమును దెలుపుచున్నాను. హారవిలాసము శ్రీనాథుని స్వతంత్ర గ్రంథమని గదా లోక మనుకొనుచున్నది. హేమచంద్ర కృత కావ్యానుశాసన వ్యాఖ్యానమున 'సుజనదుర్జనస్వరూపం యథాహారవిలాసే' అని కన్పించుచున్నది. ఆవ్యాఖ్యానోదాహృత మగు హారవిలాసము మృగ్యమగుటచే నిపుడు మన మేమనుటకు నవకాశము లేదు. కనుక స్పష్టనిదర్శనము కన్పించువఱకు నీ రసాభరణమును స్వతంత్ర గ్రంథమే యనవలయును.

౪

రసాభరణమునఁ బ్రథమాశ్వాసమున స్థాయిభావములకు లక్ష్యలక్షణములను, విభావానుభావ సాత్త్విక భావలక్షణములను శృంగారాది నవరసములకు నుదాహరణముల నొసఁగి కవి రసము సామాజికానుభావ్య మని నిర్ధారించెను.

రెండవ యాశ్వాసమున నాలంబనోద్దీపన విభావములకు లక్షణమును దెలిపి, భావహావాదులగు శృంగార చేష్ట లుద్దీపనాంతర్గతము లని లక్ష్యలక్షణములతో వాని నొడివి, యుద్దీపనాలంకృతులను, నుద్దీపన స్థలంబులఁ బేర్కొని యనుభావమును దెలిపి, యష్టవిధ సాత్త్విక భావములకు, ముప్పది మూఁడు సంచారిభావములకు సోదాహరణముగా లక్షణములను జెప్పెను. ఇందు సంచార్యాది భావలక్షణముల నొండురెంటు చోటుల మతభేదము కన్పించును గాని యది పాటింపఁదగినది కాదు. ఈప్రకరణమున నేర్చుకొనఁదగిన విషయ మొకటి కలదు. సంస్కృతమున నాలంకారికులు పలువురు తెలుపని శృంగార, భక్తి, వాత్సల్యములకు నైకకంఠ్యమును గవి సాధించినాఁడు:—

“రతి దా నాయకనాయికాదిపరతన్ రంజిల్లు శృంగారమై
క్షితిలో దేవగురుద్విజాదిపరతం జెన్నొందు సద్భక్తియై
సుతమిత్రాశ్రిత సోదరాది పరతన్ సొంపారు వాత్సల్యమై”

తృతీయాశ్వాసమున సంభోగ విప్రలంభ శృంగారములను జూపి యాలంకారికులు సంస్కృతమున సాధారణముగాఁ జెప్పనని, నాట్యవేదమున మాత్రమే తెలుపఁబడిన, పంచవిధ మగు వాగ్విలసన, నైప, ధ్యాంగక్రియా, సంకీర్ణ, మిశ్ర, శృంగారమును గూడ విస్పష్టముగాఁ గవి దెలిపినాఁడు; పిదప భావోదయాదులను రససాంకర్యములను దెలిపెను. నాలవ యాశ్వాసమున నాయికానాయకులఁ గూర్చి దిఙ్మాత్రముగా వ్రాసినాఁడు.

౫

స్థాలీపులాకన్యాయమునఁ బాఠభేదముల నొకింతఁ జూపుదును. రసాభరణము రెండవపుటలో నుత్సాహలక్షణముఁ దెలుపునపుడు “లోకోత్తర కృత్యంబులు గైకొని యవి యెడపకుండ”నను పాఠము నాదరించి“యవి యెడఁపకుండ”ననుపాఠమును సూచించినారు ప్రకాశకులు. రెండుపాఠములకు సామాన్య తాత్పర్యమున భేద మంతగాఁ బొడకట్టక పోయినను సూక్ష్మముగ

నాలోచించినచో భేదము విస్తారముగా నున్న దని ‘కార్యారంభేషు సంరంభః స్థేయా నుత్సాహ ఉచ్యతే” మొదలుగాఁ గల వాక్యములను జూచినపుడు తోఁపక పోదు. మఱియు మూఁడవ పుటలో విస్మయ లక్షణమునఁ ‘జేతోవిస్మృతి విస్మయ...” అను పాఠమునే ప్రకాశకు లేల యంగీకరించిరో తెలియదు. “విస్మయశ్చిత్త విస్తారః పూర్వాదృష్ట విలోకనాత్” మొదలగు నాలంకారిక వాక్యములను జూచినచో “విస్తృతి”యనుపాఠమే సరియగు నర్థబోధమునకుఁ దోఁడగు ననియు ‘విస్మృతి’ యనర్థబోధక మనియుఁ దెలియక పోదు. నాలవపుటలో, “నీసమూహంబు రసముల కెల్ల నిట్లు” అనియే యుండ నగును గాని యాదృతమైన పాఠ మనర్థబోధక మని తెలియనగు. పదునొకండవపుటలోఁ జకితలక్షణమును జెప్పు పద్యమునఁ “జూపులు చలింపఁగాఁ గడు” ననుపాఠమునే సహృదయులు గ్రహింపనగు. పందొమ్మిదవ పుటలో వ్యాధి కుదాహరణమైన పద్యమునఁ “దరుశి హరి బాళి” యను పాఠమే సొగసైనది. బాళి యనఁగాఁ గాంక్ష. ఇరువదిరెండవ పుటలో మొదటిపద్యమునఁ “దగు నాతని కీకపట ప్రయోగముల్” అనుదాన వ్యంజిత మగు నర్థమే యాదృతపాఠము నర్థము కంటె బాగుగనున్నదని సహృదయులు తెలియకపోరు.

ఈ గ్రంథప్రకాశకులు తా మొసఁగిన పాఠములు చెన్నపురి దొరతనమువారి లిఖితపుస్తక భాండాగార ప్రతినుండి గ్రహింపఁబడిన వని తెలుపుచున్నారు. అట్టి పాఠములను గ్రహించుట యవసరమే కాని యితు పాఠములను బద్యమున నవ్వొప్పించి సరియగు పాఠములను గ్రింద గుర్తించుటకై వదలుట న్యాయముగా లేదని నా తలంపు. బీభత్సరసోదాహరణ పద్యమునఁ బ్రకాశకు లాదరించిన పాఠమున కెట్లర్థము చెప్పవలయునో నాకు బోధపడుట లేదు. క్రింద వారుదాహరించిన పాఠభేదము నంగీకరించిన నేరైనఁ బద్యమర్థము కాలే దనఁగలరా యని నాకు సందేహము. బహుపాఠముల నిచ్చుట యవసరమే, కాని గ్రంథమున నాదరణీయ పాఠము నవ్వొప్పించుటయు నవసరమే యని నా విన్నపము.

ఇంక నొక్కమాట. ఇందును లేఖకప్రమాదములు నచ్చుతప్పులును సంభవించియున్నవి. చూ. “బొదవినసీలవేణియునుబున్నమచందురు నాదరించు నవ్వదనము” ఇత్యాదులు.

రసాభరణమునఁ గైతను గూర్చి విస్తరము చెప్పఁదగిన దేదియు లేదు. పద్యములు శ్రుతిమాత్రతోఽర్థబోధకములగు శబ్దముల కూర్పును గలిగి ప్రసాదగుణ విలసితములై యలరారుచున్నవి. ఇట్టి గ్రంథముల ప్రయోజన మనల్పముగా నిప్పుడు మనభాషకుఁ గలదు. దీనిని బైకిఁ దెచ్చినందులకుఁ బ్రకాశకులు సర్వవిధముల గేయులు. మఱియు నిట్టిగ్రంథములను లోకమునకు నాంధ్రసాహిత్యపారిషదులు ప్రసాదింతురని నమ్ముచున్నాను. ఇచ్చటికే భూమిక మితినిమీఱినది. ఇతోఽధిక మనపేక్షణీయము. సెలవు.

కాకినాడ,
౨౩—౨—౧౯౩౧.

విద్వాన్ కోపల్లె శివకామేశ్వరరావు,
F. A R U. & P O L

రసాభరణము.

ఈగ్రంథము పరిషత్తునకుఁ జాలకాలముక్రిందటనే కాకినాడసమీపమునం దున్న కుయ్యేరుగ్రామనివాసులు బ్ర॥ హరిసోమయాజుల సుబ్బరావుగారు పంపినది. క్రోధన సం॥ ఆషాఢ బ ౮ శుక్రవారమున శృంగారకవి వెంకయ్యగారు వ్రాసినది. పరిషత్పుస్తకభాండాగారములో సంఖ్య 1781 గలదిగానున్నది. తాళపత్రప్రతి. దీనిని, చెన్నపురిలో దొరతనమువారి పుస్తకభాండాగారములోని రెండుప్రతులతో సరిచూపించితిమి. ఆరెంటిలో నొకటి కాగితపుప్రతి. రెండవది తాళపత్రప్రతి. అందు నిందునుగూడ కృత్యాదిని బద్యములు లేవు. కవి యట్లే ప్రారంభించెనా యనఁజాలము. కొన్నిసందేహములును లేఖకప్రమాదములును నెందును దీఱలేదు. ఒకవిధముగా నీప్రతిని లోకములో విడిచినారము. ఎవ్వరియొద్దనైనఁ బూర్ణగ్రంథ మున్నవారు తప్పులు సవరణలుఁ దెలిపినచో ద్వితీయముద్రణ మింతకంటెఁ బరిశుభముగాఁ జేయింపఁదలఁచుచున్నారము. సంపూర్ణప్రతి నిర్దుష్టమైనది ముందు దొరకునను నూహతో నిపుడు స్వల్పప్రతులే ముద్రింపించినారము.

ఈపుస్తకమునకు భూమిక వ్రాసియిచ్చి మాకు సాయపడిన విద్వాన్ కోపల్లె శివకామేశ్వరరావుగారియెడల మేమెంతయుఁ గృతజ్ఞులము.

ఆం. సా. ప.

విషయసూచిక.

— ప్రథమాశ్వాసము —

నవరసములు ...	౧
రతికి నుదాహరణము ...	
హాసమునకు ,,	
శోకమునకు దాహరణము ...	౨
క్రోధమునకు ,,	
ఉత్సాహమునకు ,,	
భయమునకు ,,	
జుగుప్సకు ,, ...	౩
విస్మయమునకు ,,	
శమమునకు ,,	
విభావము ...	౪
ఉద్దీపనవిభావము	
అనుభావము	
సంచారము	
శృంగారాదులవర్ణనములు	
శృంగారరసాధిదేవతలు ...	౫
హాస్యరసాధిదేవతలు	
కరుణరౌద్రవీరరసాధిదేవతలు	
భయానకబీభత్సాద్భుతశాంతరసాధిదేవతలు	౬

— ద్వితీయాశ్వాసము —

శృంగారభక్తివాత్సల్యంబులు	౮
విభావాదులు	
ఆలంబనము	౯
ఆలంబనగుణంబు	
భావహావములు	
హేల	
మాధుర్య, లీలా, విలాసములు	౧౦
విభ్రమము	
కిలికించితము	౧౧
భావసూచకము	
కుట్టమితము	
బిబ్బోకము	
లలితము	
కుతూహలము ...	౧౧
చకితము ...	౧౨
విహృతము	
హాసము	
ఉద్దీపనాలంకృతి	
ఉద్దీపనస్థలంబులు	
ఋతువులు ...	౧౩
స్తంభాదిసాత్త్వికలక్షణములు	
ప్రళయము	
రోమాంచస్వేదములు ...	౧౪
వైవర్ణ్యవేపథువులు	
అశ్రువైస్వర్యంబులు	
సంచారికలక్షణములు	

నిర్వేదము ... ౧౫
గ్లాని
అసూయ
మదము
శ్రమము
ఆలస్యము
దైన్యము ... ౧౬
చింత
మోహము
స్మృతి
ధృతి
వ్రీడ
చపలత ... ౧౭
హర్షము
ఆవేగజడతలు
గర్వవిషాదములు
ఔత్సుక్యనిద్రలు ... ౧౮
అపస్మారసుప్తులు
ప్రబోధామర్షములు
అవహిత్థోగ్రతలు ... ౧౯
మతివ్యాధులు
ఉన్మాదచరమములు
త్రాసవితర్కంబులు ... ౨౦

—తృతీయాశ్వాసము—

అభిలాషాదులు ... ౨౧
అభిలాషహేతుకవిప్రలంభము
విరహహేతుక ,, ... ౨౨
ప్రవాసహేతుక ,,
కరుణాత్మకవియోగశృంగారము
ద్వాదశావస్థలు ... ౨౩
చక్షుఃప్రీతి
మనస్సంగతి
సంకల్పంబు
ప్రలాపితము ... ౨౪
జాగరము
కార్శ్యము
అరతి
లజ్జాత్యాగము
సంజ్వరము ... ౨౫
ఉన్మాదము
మూర్ఛ
మరణము
ధన్యత ౨౫
పంచవిధశృంగారము ... ౨౬
వాగ్వృత్తి
అంగక్రియ
అనులేపనశృంగారము
ఆభరణశృంగారము
వస్త్రశృంగారము
మాల్యశృంగారము ... ౨౭
చతుర్విధశృంగారము
సంకీర్ణశృంగారము
నైపథ్యక్రియాత్మకమిశ్రము
వాగ్వృత్తిక్రియాత్మకమిశ్రము
భావోదయాదిచతుష్టయము
భావోదయము
భావశాంతి ... ౨౮
భావసంధి ... ౨౮
భావశబలత
రససంకరంబులు

శృంగారహాస్యసంకరము
శృంగారరౌద్రసంకరము
శృంగారకరుణసంకరము
శృంగారవీరసంకరము ... ౨౮
శృంగారభయానకసంకరము
శృంగారాద్భుత సంకరము ౨౯
శృంగారశాంతసంకరము
రౌద్రబీభత్ససంకరము

— చతుర్థాశ్వాసము —

సాధారణనాయకులు ... ౩౦
ధీరోదాత్తుఁడు
ధీరోద్ధతుఁడు
ధీరలలితుఁడు
ధీరశాంతుఁడు ... ౩౧
నాయకనాయికాప్రకరణము
అనుకూలనాయకుఁడు
దక్షిణనాయకుఁడు
ధృష్టనాయకుఁడు
శఠనాయకుఁడు ... ౩౨
నాయికాలక్షణము
స్వకీయ
పరకీయ ... ౩౩
పణ్య
ముగ్ధ
మధ్య
ప్రగల్భ ... ౩౪
ప్రౌఢ
లోల
వశ్యావిధానములు
శృంగారనాయికలు ... ౩౫
స్వాధీనపతిక
వాసకసజ్జిక ... ౩౬
విరహోత్కంఠిత
విప్రలబ్ధ
ఖండిత
కలహాంతరిత
ప్రోషితభర్తృక ... ౩౬
అభిసారిక
స్వాధీనపతికకుదాహరణము ౩౭
వాసకసజ్జికకుదాహరణము
విరహోత్కంఠితకుదాహరణము
విప్రలబ్ధకుదాహరణము
ఖండితకుదాహరణము
కలహాంతరితకుదాహరణము
ప్రోషితభర్తృకకుదాహరణము ౩౮
అభిసారికకుదాహరణము
స్త్రీజనగుణవిశేషంబులు
ధీరాధీరనాయికలు
పరుష
ఉత్తమమధ్యమాధమనాయికలు ౩౯
ఉత్తమనాయిక వచనము
ఆనాయిక కోపము
ఆనాయిక ప్రసన్నత
మధ్యమనాయిక
,, వచనము ... ౪౦
,, కోపము
,, ప్రసన్నత
అధమనాయిక
,, వచనము
,, కోపము
,, ప్రసన్నత
చాతుర్వర్ణ్యగృహిణులు. ౪౧
మన్మథమహత్త్వము.

శ్రీరస్తు.

రసాభరణము.

ప్రథమాశ్వాసము. *

శ్లో. శృంగారహాస్యకరుణా రౌద్రవీరభయానకాః
బీభత్సాద్భుతశాంతాఖ్యా రసాః పూర్వైరుదాహృతాః.

సీ. చారుశృంగారరసస్థాయి రతి యగు హాస్యరసస్థాయి హాస మరయఁ
గరుణరసస్థాయి పరఁగ శోకంబు రౌద్రస్థాయి క్రోధమై తనరుచుండు
వీరరసస్థాయి వెలయు నుత్సాహంబు తలఁప భయానకస్థాయి భయము
ప్రకట జుగుప్స బీభత్సరసస్థాయి విపులాద్భుతస్థాయి విస్మయంబు
విమలశాంతరసస్థాయి శమ మనఁగ, నిట్లు నవరసములకు నూహింపఁగలిగి
యుచితస్థాయిభావంబు లతిశయిల్లుఁ, బ్రసవఫలరాసులకుఁ బాదపంబులట్లు.

క. రత్యాది నవకమునకుం, బ్రత్యేకము లక్షణములు పన్నుగ నార్య
స్తుత్యములై హృద్యము లగు, నత్యుత్తమలక్షణముఁ బ్రియంబునఁ దేర్తున్ †

క. తరుణులుఁ బురుషులు నితరే, తరసంభోగేచ్ఛ వెలమి దలకొనఁగాఁ ద
త్పరమతిఁ దివురుట శృంగా, రరసజ్ఞులమతమునందు రతి యన నెగడున్.

— రతికి నుదాహరణము —

ఉ. మారుఁడు రూపవంతుఁడు, హిమద్యుతి చల్లనివాఁడు, రమ్యసం
చారవినోదశీలుఁడు వసంతుఁడు, వెండియు సద్గుణాఢ్యు లు
న్నారు మహీశు లెవ్వరును నాహృదయంబున కింపు గారు నా
కోరిక సర్వసేవ్యుఁ డగు గోకులనాయకుఁడే తలోదరీ.

క. క్రూరత లేని వికారా, కారాద్యము లెచటనైనఁ‡ గలిగిన వేళన్
గోరనఁ దోఁతెంచు మనో, హారివికాసంబు పేరు హాసం బయ్యెన్.

— హాసమున కుదాహరణము —

ఉ. శౌరి రఘుప్రభుండు రవిజాత పయోనిధి యంచు గోపికల్
తోరపుఁదీఁగెలోఁకలును దోఃపదయానముఁ బూని వానరా
కారమెలర్పఁ దాఁటుచును గంతులు వేయుచుఁ బౌఁజు తెంచి త
త్తీరనగంబునన్ శిలలు దెచ్చి గుభుల్లున వేతు రార్చుచున్.

---

*కృత్యాదిపద్యములు లభింపలేదు. † దేర్తున్ ‡ లెచటనైనన్ § త్తీరసగంబులన్ (ఇందలి పాఠభేదములు చెన్నపురి దొరతనమువారి లిఖితపుస్తకభాండాగారప్రతినుండి గ్రహింపఁబడినవి.)

క. విధివశమునఁ దన ప్రజకగు, నిధనాదులు వినినఁ దనదు నెమ్మనమున న
త్యధిక మగు నెగులు వొడమిన, నధీరమతిఁ బొగుల శోక మపగతశోకా!

— శోకమున కుదాహరణము —

ఉ. అన్న! సభాస్థలంబున దురాత్మకులై తలపట్టి యీడ్చి రం
దున్న ప్రభుల్ గనుంగొనఁగ నోర్వఁ ద్రోణగిరి చీర శూరులు
న్నన్ను నుపేక్ష చేసిరి యనాథఁ జుమీ కరుణింపు దిక్కు నీ
వన్న వధూటిమాట విని యక్షయ మంటివి నెత్తమాడుచున్.

క. ఏపున నితరుల ద్రోహా, లాపాదులు తనదుపీనులన్ సోఁకినచో
నేపురుషునిమదిఁ బొడలుఁ బ్ర, కోపజ్వలన మది నెగడఁ గ్రోధ మనంగన్.

— క్రోధమున కుదాహరణము —

ఉ. తిట్టలు పెక్కు సైఁచితి మతి న్మనుజాధముఁ జేలక్రొవ్వనో
యిట్టలు ధర్మరాజుసభ నెగ్గులు వల్కిన దైత్యకోటి ము
ప్పెట్టలఁ దూలఁదోలు మదభీప్సితదర్శన మీసువర్శనం
బెట్టలు సేయునో యిచట నిందఱుఁ జూతురుగాక చైద్యునిన్.

క. లోకోత్తరకృత్యంబులు, గైకొని యవి *యెడపకుండఁ గావించుదృఢా
స్తోకప్రయత్న మది సుగు, ణాకర యుత్సాహ మనఁగ నభినుతి నొందున్.

— ఉత్సాహమున కుదాహరణము —

ఉ. బాణునిఁ గాతునంచుఁ బటుబాహుబలంబున నడ్డగించి యా
స్థాణుఁడు దానునుం బ్రమథసంఘముఁ బన్నినఁ బన్నినీ రణ
క్షోణిఁ బరాక్రమస్ఫురణ సూపెద శత్రుని యేపు మాపెదన్
శోణితపట్టణంబు వెసఁ జొచ్చెదఁ ద్రుంచెద దైత్యుహస్తముల్.

క. ఘోరము లగుసత్యుగ్రా, కారాదులవలన మనసు కళవళపడఁగా
సైరింపరాక తూలుట, యారయ భయ మనఁగ నెగడు నభయవిధాయీ.

— భయమున కుదాహరణము —

ఉ. మించుగఁ బాంచజన్య మెలమిం గరపద్మయుగంబునందుఁ గీ
లించి నిజాధరోష్ఠమున లెస్సగఁ గూర్చి మురారి లీలఁ బూ
రించిన గుండియ ల్వగిలి ద్రెక్కొను భీతి నశేషదైత్యులుం
జంచలచిత్తులై నలుదెసం జెడి పాఱిరి తద్ఘనధ్వనిన్.

*యెడపకుండ.

క. మేదోమాంసాసృక్క్ర, ల్యాదివివిధదుష్టదర్శనాదులవలనం
బ్రాదుర్భవించుహేయం, బేది యది జుగుప్స యనఁగ నెన్నికకెక్కున్.

— జుగుప్స కుదాహరణము —

ఉ. చిక్కిరి నేఁడు రక్కసులు సీ బలభద్రునిముష్టిఘట్టనం
బుక్కిటిమద్యముల్ రుధిరపూరము నొక్కటిగా బుగుల్కొనం
గ్రక్కుచు నీరధారఁ దెగి కండలు గుండెలుఁ గీకసంబులుం
దక్కక చిక్కుజీరువడి దగ్గఱ రాలెఁ బూతిగంధముల్.

క. క్షితిఁ గారణంబుకంటెను, వ్యతిరిక్తం బైనయట్టి యభినవకార్య
స్థితిదర్శనచేతోవి, స్మృతి* విస్మయ మనఁగ నుల్లసిల్లు ముకుందా.

— విస్మయమున కుదాహరణము —

చ. కొడుకఁడ వైననీకు నిదె క్రొస్సనుచున్ సెలవింగరాంగుళం
బిడి భువనప్రపంచము లనేకము లంగిటఁ గాంచె నందులోఁ
గొడుకున కుగ్గువెట్టు తనకోమలరూపము నొప్పఁ గాంచి య
ప్పడఁతి యశోద నివ్వెఱఁగుపాటు వహించె మనోగతంబునన్.

క. ఎరవగు† సంసారం బ, స్థిరముగఁ గని నిర్వికారచేతనుఁ డగు న
ప్పురుషుని సుఖదుఃఖాద్య, స్మరణము లోకంబునందు శమ మైచెల్లున్.

— శమమున కుదాహరణము —

చ. కటకట! రాజ్య మర్త్యనరకం బటె దేవపదంబు లన్నియుం
గుటిలనిశాటభర్జనలకు న్పదనం బటె యింక సౌఖ్య మే
మిటఁ గల దంచు సర్వమును మిథ్యగఁ జూచు బుధాళి లోనిసం
కటములు బాహ్యదుర్దశలుఁ గ్రాఁగు గదాధరరక్షణంబునన్.

క. స్థాయిత్వం బీభావని, కాయంబున కేమిట న్విఘాతము లేకు
చ్ఛేయ మగు వోడి యేమిటఁ, గాయక తలకొను రసానుభవ మని రేనిన్.

వ. స్థాయిభావములు సజాతీయ విజాతీయంబులం జెడక దృఢవిభావ సదమ
లానుభావ సాత్త్వికభావసంచారికభావముల రసములై వర్తించు నందు సజా
తీయ విజాతీయభావము లెట్టి వనిన.

క. అరయ సజాతీయములై, జరగు నిజస్థాయిభావజనితాంతరముల్
సొరిది విజాతీయములై, జరగుఁ బరస్థాయిభావజనితాంతరముల్.

*విస్మృతి †ఇరవగు

వ. మఱి విభావం బెట్టి దనిన.

క. చను నాలంబన ముద్దీ, పన మనఁగా ద్వివిధమై విభావము మఱి యం
దున నాలంబన మన్నది, ననుపమసమవాయికారణము రసమునకున్.

వ. మఱియు నిమిత్తకారణం బగు నుద్దీపనవిభావం బెట్టి దనిన.

క. ఇల నుద్దీపన మొకటియు, నలి నాలంబనగుణం బనంగాఁ దచ్చే
ష్టలు నా దదలంకృతి యన, నలరుఁదటస్థములునాఁగ నగు నలు దెఱఁగుల్.

క. తొలఁగదు కార్యము మొదలం, గలసియుఁ జేయు సమవాయికారణమది తాఁ
గలయక కార్యమొనర్చును, నలిఁ దొలఁగు నిమిత్తకారణం బనునది తాన్.

క. అనుభావంబు కటాక్షం, బును భుజవిక్షేపణంబు మొదలయి కార్య
త్వనిరూఢి నుల్లసిల్లును, విను స్తంభాదు లష్టవిధసాత్త్వికముల్.

క. తగు సంచారము లనఁగా, మొగి నిర్వేదాదిభావములు ముప్పదిమూఁ
డగు రసికులమతమున నవి, జగమున సహకారు లగుచు సన్నుతి కెక్కున్.

గీ. కారణముఁ గార్యమును సహకారిచయము, నైవిభావాదు లీభంగి నతిశయిల్లు
నీసమూహంబు రసములం దెట్లయట్లు*, నడచుఁ జిత్రరసానుగుణంబుగాఁగ.

ఉ. ఆదట వర్ధమానవిభవాతిశయంబున వార్ధులట్లు ర
త్యాదులు వీచులట్లుదయమై నడఁగుం బెరభావపంక్తి ని
ర్వేదముఖోపభోగరుచివృద్ధిరసం బది నాట్యసంగతిన్
మోదమెలర్ప సభ్యులమనోగతులం†దగు కార్యమై చనున్.

క. రసములవలనరసంబులు, పొసఁగఁగ నుదయించునని యుఁ బూర్వోక్తముగన్
వసుమతి నొకరసమున కొక, రసము విరసమనియుఁ జనుపురాకృతకృతులన్

సీ. శృంగారమునఁ బుట్టెఁ జెచ్చెరహాస్యంబు గలుగు రౌద్రంబునఁ గరుణ మఱియు‡
వీరంబువలన భావింప నద్భుతమగుఁ బటుభయానకము బీభత్సఁ బొడముఁ
బరఁగు శృంగారబీభత్స లొండొంటికి హాస్యంబుఁ గృపయు ననోన్యరిపులు
రౌద్రాద్భుతములు పరస్పరద్వేషులు మిథ్యాహితులు వీరభయానకములు
త్రివిధలక్షణములఁ దీపించు నన్నియు, రూపమునఁ దలిర్పు రూపరసము
వాక్ప్రవృత్తి దోఁప వాగ్రసంబగుఁ గ్రియ, లందుఁ గానఁబడుఁ గ్రియారసంబు.

సీ. శృంగారముత్పలాంచితము విష్ణుఁడు రాజు1 తెలుపుహాస్యము గణాధిపుఁడు భర్త2
కరుణ కపోయంబు కాలుఁ డేలిక రౌద్ర మవ్యక్తరాగంబు హరుఁడు వరుఁడు

---

* కెల్లనిట్లు † మనోగతులుం ‡ రౌద్రమునఁ బ్రఖ్యాతకరుణ కిలక్షణములు 1. భర్త
2. ఱేఁడు.

వీరంబు గౌరంబు విభుఁడు వజ్రి భయానకము ధూమ్రరుచి మహాకాళుఁడీశుఁ
డసితంబు బీభత్స మధిపతి నంది యద్భుతము పీతము దయితుండు బ్రహ్మ
వర్ణముల నెల్ల మీఱెడి యస్వామిపరత, వెలయు నిర్వేదధృతి భావములను శాంత
మిట్లు రసవర్ణములు రసాధీశ్వరులును, గోరి యెఱుగుట రసికత గోపకృష్ణ.

క. ఎసఁగం దొమ్మిది విలస, ద్రసములు తత్తదధిదేవతాసహితముగా
రసశాస్త్రకోవిదులమా, నసములకు ముదావహింతు నవపద్యములన్.

శృంగారరసము—

ఉ. శ్రీకుచకుంభకుంకుమరుచి న్మణిశోచులు వైజయంతికా
స్తోకమరీచులుం గనకశోభితవస్త్రములు న్నిజోజ్జ్వల
శ్రీకి నవీనవిస్ఫురణఁ జేయఁగ గోపవధూసమేతుఁడై
గోకులవీథుల న్మెఱయు గోపకుమారుఁ డుదారలీలతోన్.

హాస్యరసము—

ఉ. నిక్కి జగాపుటస్థతటినిం దనతొండము సాఁచి పేర్చి యా
చక్కటి గౌరి సూడ నిలఁ జల్లినఁ బెక్కుముఖంబులై చనన్
గ్రక్కున శూలిహస్తదశకంబున నాఁపినభంగి* సూచి మై
గ్రక్కదలంగ నవ్వుచును గంతులువేసె గజాస్యుఁ డుబ్బుచున్†.

కరుణరసము—

చ. హరి నొకనాఁడును గొలువరా బహుబాధలఁ గుంద నుస్సులై
తిరి నరులార దిక్కు గలదే భవదుష్కటలోకశాపముల్
పొరిఁ బొరి నేఱులై మిగులఁ బొంగి సముద్రసమంబులయ్యెఁ దె
ప్పరముగ నంచు నారకులఁ బల్కెఁ గృతాంతుఁడు గస్ఫురంబునన్.

రౌద్రరసము—

ఉ. కుపితకపర్దిదుగ్ధమతిఁ గూలుఁ బురత్రయ ముండెఁ గాక యీ
త్రిపురనిశాటకోషమునఁ దీఱుజగత్త్రితయంబు నొండె నా
విపులపరాక్రమం బొకని వీక్షణ నేర్చునె నాఁగ భూరథం
బపుడు త్రినేత్రుఁ డెక్కె నిశితాస్త్రసువర్ణశరాసనాఢ్యుఁడై.

వీరరసము—

ఉ. స్రుక్కక చక్కనై నిలుపు శూరుఁడ వైనను మార్కొనంగ నీ
వెక్కడఁ బోయెదంచుఁ గడు నేపున వృత్రుని బెట్టు దాఁకె ను

---

* నాఁటినభంగి † డుబ్బన్.

క్రక్కిన వజ్రధారల నహీనమయూఖము లంతరిక్షమున్
దిక్కులు బిక్కటిల్లఁ నదితిప్రియపుత్త్రుఁ డుదగ్రలీలతోన్.

భయానకరసము—

ఉ. ఆలమునందు ఘోరదనుజావళిఁ గూల్చి నిజాస్యరేఖనా
భీలత దోఁప వాలు జళిపించుచు హుంకృతు లుల్లసిల్లఁగా
శూలికిఁ దత్పరాక్రమముఁ జూపెడువేడుక నేగునమ్మహా
కాళి విజృంభణంబుఁ గనఁ గాలునికైనను భీతిపుట్టదే.

బీభత్సరసము—

చ. దురమున నందికేశ్వరుఁడు దుర్దముఁడై నుఱుపంగ రాక్షసో
త్తరవరగాత్రముల్ మెదిగి కాళ్లను జేతులు నుత్తమాంగముల్
బరులును వీఁపులుం బెఱుఁదుఁ బ్రక్కలు రూపర స్రగ్గి రొంటి* మైఁ
బురపుర వ్రేఁగుచుం† గదురు భుగ్గున నామట నున్నవారికిన్.

అద్భుతరసము—

చ. చెలువుగఁ బచ్చిమంటఁ దగఁ జేసిన కుండనుదేహ మందులో
జల మనలంబు నాయనలసంఘము మీఁదట నోలివాయు వి
‡ట్టలముగ నొక్క బట్టబయటం బదిలంబుగ నిల్పి పెక్కురూ
పుల సృజియించె బ్రహ్మ తలపోయఁగఁ జిత్రచరిత్రుఁ డెయ్యెడన్.

శాంతరసము—

ఉ. మ్రొక్కిన వెక్కిరించినను మోదిన గంధము దెచ్చి పూసినం
ద్రొక్కిన నెత్తుకొన్నఁ గృపతోఁ గుడిపించినఁ బస్తువెట్టిన
న్నిక్కను స్రుక్క లేక తరుణీజనులందును మ్రాఁకులందుఁ దా
నొక్కవిధంబ కా మెలఁగుచుండ్రు మహాత్ములఁ జెప్ప నొప్పగున్.

క. నవరసములయందును గా, రవమున శృంగారవీరరౌద్రాద్భుతముల్
భువి లోకోత్తరనాయకు, నవిరళమున నాశ్రయించు నది యెట్లనినన్.

సీ. రసము నాయకసమాశ్రయమునఁ బ్రావీణ్యుఁ డగునటుచేష్టల నైనఁ దక్క
థాకర్ణనంబున నైన సామాజికప్రకరానుభావ్యమై పరఁగుచుండుఁ
బరగతంబయ్యు సద్భావనచే రసోదయవిశేషము విరుద్ధంబు గాదు
మఱియుమాలత్యాదిమహిళాప్రసంగంబువినుచుసభ్యులు§ నిజవనితలందుఁ

---

*రొంటిమై †బొంగుచున్ ‡ట్టలము నొక్క బయిటం బదిలంబు నిల్పియు వానిసెక్కురూ. §సభ్యుల.

దలఁపు నిలుప* రసాశ్రయత్వంబు గలుగు†
ననుకరణమాత్రమై యుండు నాశ్రయంబు
గాదు, భావకత్వాదులు గలిగనేని
వాఁడు సామాజికులయట్టివాఁడ యఫుడు.

క. ప్రకటనటుఁ డరయ సామా, జకసముఁ డగునేని వానిచే ననుభావా
దికమొ ల్లాదవు ననిన వా, నికి నిది యభ్యాసజనితనిపుణత యయ్యెన్.

ఉ. వాసన నొప్పుప్రేమ మిసువంకల లే కొకవాకఁ జెప్పిగే
నేసతియైనఁ బల్వురకు నిచ్చయొనర్పుటఁ జెప్పెనేని త
ద్భాసురలీల మ్లేచ్ఛమృగపక్షిగతింబుగఁ జెప్పిరే రసా
భాసముగా నెఱుంగుదురు భావకు లీత్రివిధప్రయోగముల్.

వ. అందును.

క. ఆఱియ సంజ్ఞాప్రకరణ, మీరీతిఁ దనర్చి వెలయు నిట రత్యాది
స్ఫారప్రకరణమును శృం, గారప్రకరణము నాయకప్రకరణముల్.

క. నవరసనాథ శ్రీనిధి, నవఖండమహీతలంబునకు నొడయఁ డొగిన్
నవనలినాసనజనకుఁడు, నవనిధిసదృశుండు సజ్జనవ్రజమునకున్.

గద్యము.

ఇది శ్రీవాణీవరప్రసాదలబ్ధవాగ్వైభవ తిక్కనామాత్యసంభవ సుకవిజన
విధేయ అనంతనామధేయ ప్రణీతం బైన రసాలంకారంబునందు‡
నవరసస్థాయిభావంబులును సజాతీయవిజాతీయంబులును
విభావానుభావసాత్త్వికభావసంచారికాభావంబులును
రసజన్మరసవిరోధాదులును సంజ్ఞాప్రకర
ణంబు నన్నది ప్రథమాశ్వాసము.

---

*నిలుపు †గలడు ‡రసాభరణ మని వాడుకలోను గ్రంథాదిని గలదు.

శ్రీరస్తు.

రసాభరణము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీయుతుఁడు భక్తలోకమ, నోయుతుఁ డాధ్రువవిభీషణుల నాకల్ప
స్థాయిగ రక్షించిన కరు, ణాయుతుఁడగు ధ్రువపురీశుఁ డధిపతి మాకున్.

క. మును సాధారణరూపం, బునఁ బ్రథమస్థాయిభావముగఁ గ్రమగతిఁ జె
ప్పిన రతికిని సాధారణ, వినుతవిశేషంబు లిచట వివరింపనగున్.

మ. రతి దానాయకనాయికాదిపరతన్ రంజిల్లు శృంగారమై
క్షితిలో దేవగురుద్విజాదిపరతం జెన్నొందు సద్భక్తియై
సుతమిత్రాశ్రితసోదరాదిపరతన్ సొంపారు వాత్సల్యమై
మితి చెప్పంగలదే రసస్థితికి బేర్కొం జూడఁగా నెయ్యెడన్.

వ. ఇట్టి శృంగారభక్తివాత్సల్యంబుల కుదాహరణము—

శా. ప్రేమం జూచిరి ప్రాణనాథుఁ డనుచున్ బింబాధరీరత్నముల్
స్వామిత్వప్రణిపత్తిమైఁ గొలిచి రోజం బౌరలోకంబు చే
తోమోదంబునఁ బుత్రభావనఁ గడుం దోతేర నంతన్ ఘన
శ్రీమీఱ న్వసుదేవదేవకు లొగిన్ సేవించి రావెన్నునిన్.

వ. మఱి తత్సజాతీయ విజాతీయంబు లెట్టి వనిన.

క. మొదల సజాతీయం బను, నది విభునకు నాయికాంతరాలోకనమై
పొదలు విజాతీయం బను, నది క్రోధాఖ్యంబు రెండు నహితము రతికిన్.

ఉదాహరణము—

ఉ. ఎన్నఁడు చూచె నన్ను నతఁ డింపుదలిర్పఁగ నాఁటనుండియు
న్నన్నన వెల్తిగాఁడు, పరమానవతీసతిపొంతఁ బోఁడు, ప్ర
చ్ఛన్నవిరోధి మజ్జనని చాయలువాఱఁగ నేమి పల్కిన
న్నిన్నక పోవుఁగాని తరుణీ మదిఁ గ్రోధము లేదు శౌరికిన్.

వ. మఱి విభావాదు లెట్టివనిన.

సీ. పరఁగ శృంగారవిభావంబులందు నాలంబనోద్దీపనలక్షణములు
నాలంబనంబు నాయకనాయికాకృతి రససమవాయికారణము దాన
ఘటకల్పనకు మృత్తికయుఁబోలె వెండి యుద్దీపనమ్మునునాల్గు తెఱఁగులందు
గురుతరాలంబనగుణము దా రూపయౌవనముఖ్యమై చేష్ట లనుపమాన

యౌవనోత్థభావహావాద్యలయ్యలం, కృతుల నూపురాది వితతభూష
లౌఁ దటస్థములు పికాదులు దఁడచ, క్రములగితి నిమిత్తకారణములు.

వ. అం దాలంబన కుదాహరణము—

చ. మెఱుఁగులపుంజ మీతరుణిమేను సుధాకరుకాంతిచేగ యీ
సౌలవశరీర మీయబలదేహము క్రొవ్విరితావిక్రోవి నా
నొఱపగు గ్నుశీరమణి యుజ్జ్వలవాసవరత్నరాజమై
మెఱసినగోపకృష్ణుఁడు సుమీ పొసఁగెన్ హృదయేశ్వరుండుగాన్.

వ. మఱి యుద్దీపనభావకంబులగు నాలంబనగుణంబున కుదాహరణము—

చ. ఉదరకృశత్వముం బిఱుఁదునున్నతి*యుం జనుదోయిక్రొవ్వియుం
బొదలిన నీలవేణియును బున్నమచందురుని నాదరించు న
వ్వదనముఁ గన్నుదోయిగరువంబును నుక్కిశి కింతయొప్పునే
మదనునితల్లి దా ననుట మానిని యౌవనమందె† తెల్పెడిన్.

వ. ఉద్దీపనంబునందు శృంగారచేష్ట లన్నవి భావ, హావ, హేలా, మాధుర్య, ధైర్య, లీలా, విలాస, విచ్ఛిత్తి, విభ్రమ, కిలికించిత, భావసూచక, కుట్టమిత, బిబ్బోక, లలిత, కుతూహల, చకిత, విహృతి, హాసంబు లనం బదునెనిమిది యయ్యెం దత్స్వరూపోదాహరణంబు లెట్టి వనిన.

క. మానితమైనరసాభి, జ్ఞానమునకు యోగ్యమగుట‡ ననుభావంబై
దాన నొకించుక గానఁగ, నైనవికాసంబుపేరు హావం బయ్యెన్.

భావహావములకు రెంటికి నుదాహరణము—

ఉ. ఆలతి చేసె వల్లకి నఖాగ్రమునన్ శ్రుతిఁగూడ మీటుచున్
బాలకి నిర్విశంకగతిఁ బాడెడు§ బాల్యమునందు నీకళల్
మే లనవచ్చు నవ్వనిత మిండతయయ్యును బాడుచుండె సి
గ్గేల తనూలతం బులక లించుక యేల వహించెఁ గేశవా.

క. భావంబున సువ్యక్తం, బైవిక్రియ దోఁప హేలయగు నాభరణా
భావమునందును నంచిత+, భావము మాధుర్య మనఁగఁ బ్రస్తుతికెక్కున్.

హేల కుదాహరణము—

చ. ఇతరు లెఱుంగకుండఁ గమలేక్షణ నీహృదయంబులోన దాఁ
చితి మురవైరి నించుకయుఁ జెప్పవు చెప్పకయున్నమాను నీ

---

* బిఱుఁదియున్నతి. † యౌవనమందుఁ ‡ ఐయోగ్యగనుట. § బాడెడు. + నదంచిత.

యతులతనూలతం బులక లంతట నిండఁగఁ బర్వ నీమనో
గతమున నున్నగోప్యము ప్రకాశముగా నిదె చాటిచెప్పెడిన్.

మాధుర్యంబున కుదాహరణము—

క. గెలిచిరి ముజ్జగములు నీ, లలనలు కృష్ణస్వభావలావణ్యత నో
చెలిమఱియునన్యై సేయుట, పొలుపుగఁ దద్భూషణములు * భూషించుఁజుమీ.

క. శీలనువదలమి † ధైర్యం, బాలోకింపంగఁ బ్రియుని యట్లం బ్రియయుం
బోలఁగ నాగతిచేష్టలు, చాలఁగ నొనరించెనేనిఁ జను లీలయనన్.

క. కులసతులు మాట దప్పటఁ, దలఁపుల నెల్లచో గదాధరుని గుణం
బులు న న్నలయింపెడినో, చెలియా నేనింక నేమిసేయుదుఁ జెపుమా.

లీల కుదాహరణము—

క. హరి యెందరిగిన నగుగురు, హరియెయ్యెడనున్ననుంపుహరి చేయుపనుల్
బరువడిఁ దానుంజేయును, హరిక సతివ తోడునీడ యైనది చెలియా.

క. ప్రియశుభదర్శన మగు, ప్రియవేషు విలాసమగు ధరిత్రిని విద్భ
ప్రియనంగాఁ బొల్పగు నా, రయసర్వాభరణములకు రమ్యంబైనన్.

విలాసమున కుదాహరణము—

ఉ. భామ ముకుందుఁ జూచె విలసద్బహులీలలు మేళవింపఁగాఁ
బ్రేమరసోదయస్ఫురణఁ బెల్లున నొక్కట సాత్వికంబు లు
ద్దామత నంకురించె విదితంబుగ నిట్టివిలాసస్పదం
గాముని శిల్పచాతురి జగంబున సన్నుతికెక్కె నెంతయున్.

క. పలుదొడవులు నాకేటికిఁ, బలుదొడవులు కృష్ణరచితభావజచిహ్నం
బు లనుతెఱంగునఁ గోమలి, పొలుపారెడుఁ గంటకొం చెపుందొడవులతోన్.

క. కడురయమునఁ దొడవులు వి
డ్వడఁ దొడుగుట విభ్రమంబు భయమును బ్రియమున్
వెడగినుకయు మొదలుగఁ జో
ప్పడునే గిలికించితంబు పతిఁ గవయునెడన్.

విభ్రమమున కుదాహణము—

క. తరుణి తను శౌరి రమ్మని, కరుణించుటఁ బ్రియసఖీముఖంబున విని ని
ర్భరసంభ్రమమునఁ దొడిగెం, గరములనందియలుఁ గాళ్లఁ గరవలయములున్

* సనుభూషణములు. † వదలిన.

కిలికించితమున కుదాహరణము—

క. వనజముఖికమరె బృందా,వనమున నేకతమ వల్లవప్రభుఁడు ప్రియం
బునఁ గొంగువట్టఁ* గంపిత, తనువునబొమముడియుగద్గదస్వరమునొగిన్.

క. పతి దడవఁగ నుదయంబగు, సుతనూరుహసమితి భావసూచకమయ్యెన్
రతిసంసర్గమున నహరి,మితసౌఖ్యము కలిమి కుట్టమిత మనఁ బరఁగెన్.

భావసూచకమున కుదాహరణము—

క. శౌరికథాశ్రవణసుధా,సారంబున నలరియుండు వ్రజశ్రీ యొప్పెన్
శౌరీరవంచనంబున, వారింపఁగనేర రవయవంబులఁ బులకల్.

కుట్టమితమున కుదాహరణము—

క. కసమసతో హరి గవయుటఁ, గుసుమశరాంకములు సఖికి గాంచించిన సి
గ్గెసఁగఁగ నమ్రానన యై, వసుధాతల మిందువదన వ్రాయుచు నుండెన్.

క. వరునిప్రసంగమున నవా,దర మది బిబ్బోక మనఁగ ధారుణి నెగడున్
భరితసుకుమారగాత్రా,తరవిన్యాసంబు పేరు దా లలిత మగున్.

బిబ్బోకమున కుదాహరణము—

ఉ. ఆతతసంపదాఢ్యుఁ డగునంతియకాదు వదాన్యుఁడౌ జగ
జ్జాతిసముల్లసద్భరణశాలిభుజాపరిఘుండు నాకళా
న్వీతుఁడు నా మురారి యని చెప్పఁగనేల ప్రియోక్తు లల్పమా
దూతిక చాలుఁ జాలు† మరుతూపులు దాఁకినఁ దాఁకనీ తుదిన్.

లలితమున కుదాహరణము—

మ. మొలనూలు న్నవరత్ననూపురములు న్మ్రోయం బదన్యాసలీ
లలు చేయించినఁ గంకణక్వణనజాలం బొప్ప నుద్యన్మృదూ
క్తు లొనర్పన్ దరహాసచంద్రికలు నిర్గూఢ గోపకృష్ణాంతికో
జ్జ్వలదాభీరవధూలలామలవిభాస్వద్రూఢి యిం తొప్పునే.

క. ఆపోవక ప్రియుఁ జూచెడి, చాపలము కుతూహలంబు శశిముఖి భీతిం
‡జూపులు పచరింపఁగడుం, జూపట్టుట చకిత మనఁగ సొంపు సెలంగెన్.

కుతూహలమున కుదాహరణము—

క. హరి గరుడారూఢుండై, యరుదేరఁగఁ జూచుటకు రయంబున సతు లె
క్కిరి హర్మ్యములు విమాన,స్ఫురితసురాంగనలతోడఁ బురణించుగతిన్.

---

*కొంగుముట్ట. †చాలుఁదోలు. ‡జూపులు చలింపఁగాఁగడుఁ.

చకితమున కుదాహరణము—

చ. ఎఱుఁగకయుండి యొండెఁ జెలి యేమియుఁ జెప్పక యొండె బిట్టు డ
గ్గఱినఁ దలంకి చూచు సతికన్నుల విప్పును భ్రూవిలాసముల్
దరము మనోజవిభ్రమవిధంబుగు నిం పొనరించు శౌరి దా
మఱియును నవ్విలాస మొకమాటు గనుంగొనఁ గోరు వేడుకన్.

క. మును ప్రాణేశ్వరుఁ గూడుట, యొనరఁగ సిగ్గువడి చెప్పకుండుట విహృతం
బనఁ జను నెలప్రాయంబున, ననువగు మధురస్మితంబు హాసం బయ్యెన్.

విహృతమున కుదాహరణము—

క. గిరితటమునఁ గలవఁటపో, హరినఖపంక్తికము లనిన నది యేల పయో
ధరతటము మూపికొనుచుం, దరుణీ లక్షింప నింతదానవె చెపుమా.

హాసమున కుదాహరణము—

క. అసదృశపావనగుణమున, హసించు నెంతెంత మధుర మగునట్లగఁ బ్రే
యసియంతంతయుఁ బొదలుం, గుసుమశరునిజయమునప్పకుందుని ప్రియముల్

క. అగు నీపదునెనిమిదియును, మొగి నుద్దీపనవిభావములఁబో విదితం
బగు నాలంబనచేష్టలు, జగదేకాలంబనప్రశస్తశరీరా.

మఱియు నుద్దీపనాలంకృతి :—

సీ. మత్తలస్రోఁతలు మణినూపురారావములకిశోరంబు లై ముద్దఁజూపు
సంగు యకరోచు లంగదాదికరుచిశ్రేణి నదుగ్గాని చెలిమిసేయ
రత్నచేలాంచలప్రభలు మౌక్తికహారలతలతోఁ గలసి మేలంబులాడ
బవిరల తళుకులు పద్మరాగోజ్జ్వలతాటంకరుచులకు సాటికెక్కఁ
గోడఁగిభూషణలక్ష్ములుతోడుసూపు, కరశింజనుదెంచిరధికశృంగారమమరఁ
బౌరకాంతలు కౌస్తుభాభరణలలితు, మణికిరీటకుండలుఁ గంసమర్దిఁ జూడ.

ఉద్దీపనస్థలంబు లెట్టి వనిన—

చ. పికములుఁ గీరశారికలు భృంగతతుల్ మృదువాయువు ల్వేలా
హాకనినదాబుఁ జంద్రుదయంబు వనంబును దీర్ఘికల్ హిమో
దకము సుగంధవస్తువులుఁ దళ్పలము *ల్వరగేహముల్ బుతు
ప్రకరము దూతికోక్తియు విపంచియు నాది యగుం దటస్థముల్.

---

* ల్వగగేహమంబురుట్ప్రకరము.

అందు ఋతువులు—

సీ. నిసికంటె మేలు మానిసి గానరాదు మాచునఁ గృష్ణుపాలికిఁ జనఁగఁగలరు
చలి విచ్చువందాఁక సైరించు మని శౌరి నింపుఁగొఁగిటఁ దడ వుండఁగలరు
పువ్వుల నెపమున మవ్వంపుఁదోఁటలఁ బలుమాఱు హరిఁగూడి మెలఁగఁగలరు
విన్వలి ఘనమంచు వెన్నునితోఁ దీఁగెచప్పరంబులఁ బ్రొద్దు జరపఁగలరు
చదలను జిమిన గోవిందుఁ బొదలఁగలరు, జలవిహారంబు చక్రితోఁ జలుపఁగలరు
నాఱుఋతువులయందు ప్రాఖ్యాంతరముల, గోపికల భాగ్య మెట్టిదో కోతలంప.

క. ఘనతరముగ నిటు వివరించిన వెల్ల విభావగతులఁ జేసన్నలు నాఁ
గనుసన్నలు మొదలైనవి, యనుభావము కార్యభాగ మని యెట్టన్నర్.

ఉ. సన్నపు *నవ్వు శాల శశిచంద్రిక నవ్వఁ గటాక్షదీధితుల్
తిన్ననిక్రొమ్మెఱుంగులకు దీకొన నెయ్యపుబోటిఁ బిల్చు చే
సన్నలు మావి కెంజిగురు చందము క్రిందుపడంగఁ జేయు నీ
కన్నియ వెన్నునింగవయుకాంక్షఁ జమీ వలరాజు నోముసిక్.

క. ఊహింపఁగ ననుభావో, దాహరణం బిద్ది; యింకఁ దగ సాత్త్వికసం
దోహము లక్షణములును ను,దాహరణముఁ జేసి తెలుపఁ దగు నెట్టనినన్.

వ. అపగతంబగు సుఖదుఃఖభావనం జేసి భావింపంబడు నంతఃకరణత్వంబు సత్త్వంబు, తత్సంభవంబులై సాత్త్వికంబు లనంగా స్తంభ ప్రళయ రోమాంచ స్వేద వైవర్ణ్య కంపాశ్రు వైస్వర్యంబు లెనిమిది యయ్యె, న దు:—

క. తలకొనిన రాగభీత్యా, దులకతమునఁ జేష్టలెల్లఁ దొలఁగి శిలాదా
రులఁ జేసినయట్లుండినఁ, గలిత స్తంభాఖ్యసాత్త్వికం బై నెగడున్.

స్తంభమున కుదాహరణము-

క. ఒడ్డారపుఁబట్టి కడు, నెవ్వెఱి యగుశౌరిఁ జూచి వెఱవడి యిదె శ్రీ
బిడ్డఁడు తనబాణంబుల, కొడ్డినగుఱిపోలెఁ గదలకున్నది కంటే.

క. రూఢిగ సుఖదుఃఖాదుల, గాఢేంద్రియమూర్ఛనంబు గదిరిన నది దాఁ
బ్రౌఢకవీంద్రులచేతను, గూఢతఁ బ్రళయ మను సత్త్వగుణమై పరఁగున్.

ప్రళయమున కుదాహరణము—

క. శ్రీనిధిఘనలావణ్యసు, ధానిధిలో మునుఁగఁబోలు నుల్లము బలకున్
వీనులఁ గన్నుల వినదుం, గాన దనం జెలుల కెల్లఁ గడు నెరవయ్యెన్.

---

* నవ్వుచాలు శశి.

క. ఖ్యాతసుఖాదులవలనఁ బ్రజాతం బగురోమవితతి సరభసముగఁ బ్ర
ద్యోతించిన నది విద్యా,న్వీతులు రోమాంచ మని గణింతురు* ప్రీతిన్.

క. శ్రమరతిఘర్మాదులచే, విమలశరీరములయందు విస్ఫుట మగున
చ్ఛమటకు నభిధానము స్వే,దముగాఁ బల్కుదురు సప్పదమున నభిజ్ఞుల్.

రోమాంచస్వేదంబుల కుదాహరణము—

క. మనసున హరి నాలింగన, మొనరింపఁగఁ బోలుఁ బులక లొదవె నతివకుం
జనసీక యతివఁ గైకొని, పెనఁగుటఁ గాఁబోలు ఘర్మబిందువు లెసఁగెన్.

క. మదరోషవిషాదాదుల, నుదయించినపాండురత్వ మొగిఁ బ్రస్ఫుట మై
వదనమునఁ దేటపడునే, నది వైవర్ణ్యంబు పేర నలవడి యుండున్.

క. మోదమున నేని రోషభ,యాదుల నేనియును గంప మధికంబగుఁ దా
నేదేహిదేహమున నది, మేదిని వేపథు వనంగ† మెఱయుచునుండున్.

వైవర్ణ్యవేపథులు రెంటికి నుదాహరణము—

క. శ్యామసముంచితమేఘు, శ్యాముని దలఁపఁగ నేమిచంద మొకో నె
మ్మోము గడు వెల్లనయ్యెను, గాముఁడు జంకింపకున్నఁ గంపము గదిరెన్.

క. సంతోషరోషదుఃఖా,క్రాంతస్వాంతులకుఁ బొడము కన్నులనీర్ల్
చింతింప నస్రులని వ,ర్ణింతురు భావవిదు లగుమనీషులు కృతులన్.

క. ఆనందాదులవలనం, గానంగా నైనయట్టి గద్గదభాషి
త్వానూనత వైస్వర్యా,ఖ్యానంబున నలసిల్లు నాగమసరణిన్.

అస్రువైస్వర్యంబులు రెంటికి నుదాహరణము—

క. ఎం దరిగితి కృష్ణుఁడ నా,డెందము గరు‡పాడిచి తన్ను డీకొనునస్రుల్
డిందించుకొనుచుఁ బలుకఁగఁ, గందర్పుఁడె తెలియు దానిగద్గదభాషల్.

క. ప్రణుతము లగుసాత్త్వికల,క్షణముల నిటు చెప్పి యింక సంచారికల
క్షణములు ముప్పదిమూఁడును, గణుతించి సలక్షణములుగా నొనరింతున్.

వ. అవి యెయ్యవి యనిన నిర్వేద గ్లానిశంకా సూయా మద శ్రమాలస్య దైన్య
చింతా మోహ స్మృతి ధృతి వ్రీడా చపలతా హర్షావేగ జడతా గర్వ విషా
దౌత్సుక్య నిద్రాపస్మార సుప్తి ప్రబోధామర్షావహిత్థోగ్రతా మతి వ్యాధ్యు
న్మాద చరమ త్రాసవితర్కంబులు ముప్పదిమూఁడును సంచారికాభావములు.

---

* స్ఫీతులురోమాంచమనిరచింతురు. † మేదినివైఁగంపమనఁగ.

‡ డెందము గురుపాడిచి తన్నెదుర్కొనునస్రుల్-

క. శోకాసూయాతత్త్వవి, వేకాదుల నన్యరుచులు విడుచుట నిర్వే
దాకృతి దానఁ గలుగు బా,ష్పాకులతాదైన్యచింత లాదిగఁ దలఁతుర్.

నిర్వేదమున కుదాహరణము—

ఉ. చందనచర్చ లేల విలసద్ఘనసారలవంబు లేలొకో
యెందును లేనిచల్లఁదన మీక్షణరోచులఁ గ్రుమ్మువాని నా
నంద మెలర్ప సర్వభువనంబులునుం గుణసౌరభంబుపెం
పొందఁగఁ జేయువానిఁ గమలోదరుఁ దోకొని రావె నెచ్చెలీ.

క. గ్లాని యనఁగ రతికారణ,మైన సొలపుపేరు వెండి యాత్మారిష్టం
బైనపనిఁ దలఁచి యది యె,ట్లనో యని తలఁకుచుండునది శంక యగున్.

గ్లాని కుదాహరణము—

క. లోకత్రయము వహించిన, యాకృష్ణుని మోచితిం గుచాగ్రంబున నా
నీకముఖ సాహసంబున, నా కీయలయికకుఁ గారణము మఱి గలదే.

క. ఒరు లెఱుఁగకుండ నంతః, కరణంబును శౌరితోడుగడ చేసితి నేఁ
బరిచయము నిబిడపులకో,త్కరము బయలువఱుపునో కదా ననుఁ బ్రజకున్.

క. ఇతరోత్కర్ష సహింపమి, సతతంబు నసూయ మోదసమ్మోదములం
గృతమదిరాపానాదుల, నతిశయముగ నుద్భవించు నదె మదమయ్యెన్.

అసూయ కుదాహరణము—

క. సదమల రూపగుణంబున, నది దా నాకంటె నెక్కుడా చూడఁగ నే
మిదపంబుననో కో వెన్నుఁడు, వదలక చేపట్టె జాంబవంతునికూఁతున్.

మదమున కుదాహరణము—

క. పలుమఱుఁ బ్రస్ఖలితోక్తులు, పలుకుచు నెలుఁగెత్తి నగుచుఁ బటురక్తముఁ గ
న్నులు దేఱఁగ సోలెడిఁ దొ,య్యలి హరిపరిరంభచింతనామృతమదమే.

క. ఉపరిసురతాదిఖేదం, బపరిమితస్వేదకారి యది శ్రమ మగు న
చ్చపుసోమరి యై కర్త,వ్యపుఁబనులకు నైనఁ జొరమి యాలస్య మగున్.

శ్రమమున కుదాహరణము—

క. మరుజనకుఁడు నీయింటికి, నరుదేరఁగ నేల చెలఁగి యట్టును నిట్టుం
దిరిగెదు ఘర్మాంబుకణో,త్కరమున మైపూఁత గరఁగి దస్సెతి చెలియా.

ఆలస్యమున కుదాహరణము—

క. వరగృహభార మటుండెను, శరీరపోషణము చేయఁజాలదు కంటే
తరుణీమణి హరిగొద్దను, మఱి బలిమిని జేయుతత్సమాగమలీలన్.

క. చేవ చెడి తనవిరోధిం, దా వేఁడుట దైన్య మంత్ర తనకు నభీష్టం
బేవంక వచ్చునో యని, యా వేదనఁ బొరలుచుండు టది చింతయగున్.

దైన్యమున కుదాహరణము—

క. మత్పతిఁ గృష్ణుని బిలువఁగ, నుత్పలనయన చని తడసె నో మన్మథ నే
డుత్పలబాణునితీవ్రస,ముత్పతనము మాన్పుమయ్య మ్రొక్కెద నీకున్.

చింత కుదాహరణము—

క. గురుజనములు చేరినఁ జె,చ్చెరఁ గూడెను పలుక దెంత పిలిచిన నభ్యం
తరయుతుఁ డగుపురుషోత్తము,కరుణావడయు ననిక నతివగళియూహించున్.

క. భీతిని దుఃఖావేశత, నాతత మగు చింతనముల నగుమూర్ఛకుఁ బో
నైతనరు మోహ మనునది,భూతివిషయమైన యెఱుకపో స్మృతి యనఁగాన్.

మోహమున కుదాహరణము—

క. ప్రకటమనోభవాతపనిరంతరగీష్మదివసంబు లెట్టకే
లకుఁ గడతేర్చి దూతిఁ దగులాగునఁ బిల్వఁగఁబంచి యొక్కగో
పిక యభిరామవేషమునఁ బ్రీతి నలంకృతిచేసె కృష్ణుఁ డిం
చుకవడి రాకయున్నయెడ సోమకరావలి దాఁకి మూర్ఛిలున్.

స్మృతి కుదాహరణము—

క. ఉరమునఁ బాయకయున్నది, సిరి దా ము న్నేమి తపము చేసెనో జలజో
దరు మే నించుక సోఁకినఁ, బరితోషము మేను నిండి పాయదు నాకున్.

క. ధృతియగు సంజ్ఞానాభీ,ప్సితసిద్ధుల నితరవాంఛ శిథిల మగుట, స
న్నుతుల మనోరాగాదుల, మతి సంకోచనము కలిమి మఱి వ్రీడయగున్.

ధృతి కుదాహరణము—

క. నీవల్లభుఁ డరయఁగ ల,క్ష్మీవల్లభుఁ డమ్మ మేలు మేలు లతాంగీ
నీవు కృతకృత్యురాలవు, పో వీక్షించెద వసారముగ జగ మెల్లన్.

వ్రీడ కుదాహరణము—

క. వాడలవాడల వనితలు, వేడుకపడి చూడవచ్చి విలసితపింఛా
చూడుని గృష్ణుని జూడఁగఁ,దోడనె నయనములు గప్పెఁ దొంగలిఱెప్పల్

క. ఘనమగురాగద్వేషా, ద్యనవస్థానంబు చపలకాఖ్యము హర్షం
బన నొప్పు నుత్సవాదులఁ, జనుఘర్మజలాదికృత్యసక్తిఁ దలంపన్.

చపలత కుదాహరణము—

క. నారి హరిఁ జూచె మృదుహా, సారూఢతఁ దరలదృగ్విహారము లెసఁగన్
హారములు ముట్టి చూచుచు, సారెకుఁ గర్ణోత్పలంబు చక్కఁగఁ జేయున్.

హర్షమున కుదాహరణము—

చ. సరసులఁ బద్మకుట్మలమిషంబునఁ జేసినతొంటినీతప
శ్చరణఫలంబ యిప్పుడు కుచద్వయమై యివె పూను మన్మనో
హరుఁ డగుకృష్ణుఁ డిచ్చునవిరంతరకల్పలతాప్రసూనసుం
దరవనమాలికామృగమదద్విగుణీకృతగంధబంధుతన్.

— ఆవేగజడతలు —

క. క్రమమున నిష్టానిష్టా, గమచేతస్సంభ్రమమ్ముఁ గనుఁగొన నావే
గము, మఱి యిష్టానిష్టా, గమనాప్రతిపత్తినామకము జడత యగున్.

ఆవేగమున కుదాహరణము—

చ. అడరఁగ గోపకృష్ణుని విహారమహోత్సవభేరి మ్రోయఁగాఁ
బడఁతులు చూడ వేడ్కపడి భాసురరత్నవిభూషణాఢ్యము
ల్విడ వెడ సంతరించుచును వీడ్వడఁ బూనుచు సంభ్రమింపుచు
న్వడిఁ జనుదెంచి యెక్కిరి సువర్ణమయోన్నతసౌధశృంగముల్.

జడత కుదాహరణము—

క. పటుగతిఁ గృష్ణుఁడు తనముం, గిటికిం జనుదేరఁ గని సఖీజనులకు ముం
దట నుపచార మొనర్పదు, నటు గదలదు గదలకుండ దతివ ముదమునన్.

— గర్వవిషాదములు —

క. అవిరళమదమున నన్యుల, నవమానము సేఁతవలన నాత్మోత్కర్ష
వ్యవసాయత గర్వ; ముపా, యవిహీనత్వము విషాద మగుఁ జింతింపన్.

గర్వమున కుదాహరణము—

క. పెరుఁగుచు నఱుగుచు నుండును, హరిణాంకుఁడు కాలి గోర నైనను బోలం
డరయఁగ నావదనమునకు, సరి యెట్లగు నంచు నొకవ్రజస్త్రీ పలుకున్.

విషాదమున కుదాహరణము—

క. ఓరమణి నన్ను విడిచి ము, రారిఁ దగిలె మనసు నేనె యనుపఁగఁ జనియెన్
మారుఁడు నన్ను విడిచిపోఁ, డేమాపున నైన నింక నెయ్యది తెఱఁగే.

— ఔత్సుక్యనిద్రలు —

క. కడువేడుకపడి మనమునఁ, దడ వోర్వమి యుత్సుకత్వదశ; ప్రియుఁ గలలోఁ
బొడఁగనుచింత నిమీలన, మడరఁగ నిద్ర యనుపేర నభినుతి నొందున్.

ఔత్సుక్యమున కుదాహరణము—

క. ఎలమిఁ గైచేసి గోపిక, లలరన్ హరిఁ జూచువేడ్క లంతంతకు నో
ర్తిల నెట్టకేల కోర్చిరి, నలినాక్షాగమవిలంబనము హృదయములన్.

నిద్ర కుదాహరణము—

క. ఒడికంబగు హరిఁ గలలోఁ, బొడఁగని యుపగూహనేచ్ఛఁ బొరయుటఁ జూడీ
వెడమొగిచినకన్నులతోఁ, బడఁతిబయల్వొదువఁ దొడఁగెఁ* బాణిపుటములన్

— అపస్మారసుప్తులు —

క. భావింప మోహదుఃఖా,ద్యావేశము తాపకారి యగుచు నపస్మా
రావహ మగు; నేమిటనుం, బోవని సుఖనిద్ర పేరు భువి సుప్తియగున్.

అపస్మారమున కుదాహరణము—

చ. అలఘుతరోగ్రవక్త్రుఁ డగు నంగభవుం గలలోనఁ గాంచి తొ
య్యలి తనుఁ గావు కావు మను నస్ఫుట వాక్యము లుగ్గడింపుచుం
బిలుచుఁ బికద్విరేఫములఁ బిల్వదు చేరువ నున్న బోటులం
దఱచుచు లేచి త్రిప్పురు గదాధర కైకొనఁ బంత మిత్తఱిన్.

సుప్తి కుదాహరణము—

క. నలినోదరు మృదులాంకము, తలగడగా నిద్రనొంది తరుణి ప్రభాతం
బొలసిన సుఖపరవశతం, దెలియ దతఁడు మేను సఱచి తెలుపుచునుండున్

— ప్రబోధామర్షములు —

క. తెలిసి కనువిచ్చి గొబ్బున, నలవడఁ జూచుట ప్రబోధ మది; మఱి యపరా
ధులయెడఁ జూచుచుఁ బైకొను,నలుక యమర్ష మని తెలియుఁ డది భావజ్ఞుల్

ప్రబోధమున కుదాహరణము—

క. నిద్రాపమయంబున బల,భద్రావరజుండు పాణిపంకజముల ను
ద్యద్రాజవదనకుచములు, ముద్రించినఁ దెఱచె నేత్రములు సంప్రీతిన్.

అమర్షమున కుదాహరణము—

క. భానుఁ డపరగిరి దాఁటిన, మీనాంకుఁడు గోపసతులమీఁద నమర్షా
నూనమతి నిట్టుచాపము, తా నందె ముకుందుఁ డచటఁ దడయుట తగు

— అవహిత్థోగ్రతలు —

క. పౌఢమినహార్యాములయెడ, నడఁకువ దెచ్చికొని యుండు టవహిత్థ మగున్
వడిఁ బ్రతిపక్షులఁ బొడగని, యెదఁగూడిన చండభావ ముగ్రతయయ్యెన్.

అవహిత్థ కుదాహరణము—

క. తరుణులు గోష్ఠివశంబున, హరిగుణములు చెప్ప నవనతాననయై తాఁ
జరణాంగుష్ఠంబును గొని, వరవర్ణిని భూతలంబు వ్రాయుచునుండెన్.

ఉగ్రత కుదాహరణము—

క. ఆచెలువకటాక్షోల్కా,గోచరమై మిగులఁ గందెఁ గుముదాప్తుం చే
నీచెలువకుఁ దాపప్రద,మోచితముగఁ గూర్పుమా పయోరుహనాభున్.

— మతివ్యాధులు —

క. దీనికి నిది యర్థం బని, తానుపు దత్పరత చేష్ట గలుగుట మతి; యొం
దేని నొక రోగమున నవ,మానంబునఁ బొడము దర్తిమును వ్యాధి యగున్.

మతి కుదాహరణము—

క. నాతీ సంశయ మేల మ,హీతలమునఁ జంద్రుఁ డగు నుపేంద్రుఁడు వినుమా
యాతనికరములు సోఁకిన, వ్రేతలు శశికాంతమణులవిధమై యునికిన్.

వ్యాధి కుదాహరణము—

క. తరుణి హరిఁ బాసి* డెందం, బెరియఁగ శశికాంత సౌధమెక్కిన నచటం
దరుణదళవ్యజనముఁ గ,ప్పురమును బూఁబాన్పుఁ గావిపుట్టము వలసెన్.

— ఉన్మాదచరమములు —

క. ఇది చేతనం బచేతన, మిది యని వివరింపలేని దిల నున్మాదం;
బదయతఁ బరమార్తోచిత, సముపాయముఁదలఁచెనేని చరమాఖ్యయగున్.

ఉన్మాదమున కుదాహరణము—

క. బృందావనమున కోకవని,తం దోకొని కృష్ణుఁ డరుగఁ దక్కినవనితల్
కందర్పవిక్రుతి నడుగుదు, రందలి తరువులను లతల నాతనిఁ ద్రోవల్.

చరమమున కుదాహరణము—

క. మురరిపుఁ డరుదేరని తన,శరీర మేటికని యొకవ్రజస్త్రీ గోరుం
బరిపూర్ణచంద్రుపొడుపును, సురభిసమీరాగమంబుఁ జూతాంకురమున్.

---

* హరిబాళి.

—। త్రాసవితర్కంబులు ।—

క. ఏమఱుపాటునఁ జిత్తము, తా మిగులం జెదరెనేని త్రాసం బయ్యెన్;
వేమఱు బహుసంశయములఁ, దా మదిఁ దలఁపోయునది వితర్కం బయ్యెన్.

త్రాసమున కుదాహరణము—

క. ఒకగోపిక లక్ష్మీనా
యకుతోఁ గేలియలుకనుండ నద నెఱిఁగినయ
ట్లొకయుఱు మప్పుడ యుఱిమినఁ
జకితహృదయ యగుచు నతనిఁ జయ్యనఁ గౌదివెన్.

వితర్కమున కుదాహరణము—

ఉ. అక్కటనామనం బతనియందు దృఢంబుగ నిల్పి వెండి యొం
డెక్కడనేనియు న్నొగయ దించుకసేపును నాజనార్దనుం
డెక్కడ నామనోరథము లెక్కడ యెక్కడికెక్కడంచు నే
దిక్కను జేరలేక సుదతీమణి దాఁ దలపోయు నాత్మలోన్.

క. పాటించి యొనర్చితి నీ, పాటిఁ ద్రయస్త్రింశదుదితభావార్థంబుల్
తేటపడఁ ద్రయస్త్రింశ,త్కోటిదివిజసేవ్యమానకోమలపాదా.

క. ప్రకటముగాఁ రత్యాది. ప్రకరణ మది యింక నవులఁ బ్రణుతి పనగున్
సుకవు లలర శృంగార, ప్రకరణమును నాయకోత్తర ప్రకరణమున్.

క. నవనీతరసవిలోలుఁడు, భవనీరధితరణకరణపరిణాముఁడు సుధా
ర్ణవతల్పుఁ డనంతుఁడు మా,ధవపురిమందిరుఁడు వ్రజవధూవరుఁ డుర్వీన్.

గద్యము—ఇది శ్రీవాణీవరప్రసాదలబ్ధవాగ్వైభవ తిక్కనామాత్యసంభవ సుకవిజనవిధేయ అనంతనామధేయప్రణీతం బైన రసాభరణంబునందు రతిగుణప్రకర్షంబును సజాతీయవిజాతీయవిశేషంబును విభావానుభావసాత్త్వికభావసంచారికభావంబుల లక్షణంబులును రత్యాదిప్రకరణము నన్నది

ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

రసాభరణము.

తృతీయాశ్వాసము.

క. శ్రీశుఁడు శృంగారరసా, ధీశుఁడు భువనపట్టణేశుఁ డింద్రాదిదిశా
ధీశమనోహరుఁడు హృషీ, కేశుఁడు రక్షించు రుక్మిణీశుఁడు మమ్మున్.

క. మఱి సర్వరసోత్కృష్టత, నరయుచు బహుసంపదలకు నత్యాస్పదమై
మెఱసిన శృంగారరసము, తెఱఁ గంతయు విస్తరింతుఁ దేటపడంగన్.

మ. భువి శృంగారము రెండుచందములు సంభోగంబు నవ్విప్రలం
భవిధంబు న్మఱి విప్రలంభము చతుర్భావంబులై యుండు నె
య్యవి యంటే నభిలాష యీర్ష్య విరహాఖ్యానప్రవాసంబు లి
ట్లు వివేకింపఁదగు న్విచక్షణులు త్రైలోక్యైకరత్నామణీ.

క. ఆలోకనభాషణములు, నాలింగనచుంబనములు నాదిగ నెన్నం
జాలిన బహురతితంత్ర, శ్రీ లలి సంభోగనామశృంగారంబుల్.

అభిలాషములు—

ఉ. చూచితి నేత్రపర్వముగ శూరకులాంబుధిచంద్రుని న్సుధా
వీచులకంటెఁ దియ్యనయి వీనుల సోఁకెఁ దదీయవాక్యముల్
నాచనుదోయి కబ్బె జతనంబుగఁ గత్పరిరంభసౌఖ్యము
ల్వాచవి చేసె నవ్విభునివాతెఱ ధన్యత నొందితిం జెలీ.

చ. కలయకమున్న రాగ మధికం బగునే నభిలాష యిద్దఱుం
గలసినమీఁదఁ బాయుట తగ న్విరహంబు నిజేశుఁ డొండు తొ
య్యలిఁ గవయంగ నవ్వనిత యల్గుట యీర్ష్య విదేశవాసుఁడై
నిలుచుట దాఁ బ్రవాసము గణింపఁగ నన్నియు విప్రలంభముల్.

వ. అభిలాషహేతుకం బగు విప్రలంభం బెట్టి దనిన.

ఉ. వీనుల కింపొనర్చు వరవిందదళేక్షణు రూపసంపదల్
గానఁగఁ గోరు లోచనయుగం బిదె యిప్పుడు తృప్తిఁ బొందె నా
మేనికి ఘ్రాణజిహ్వలకు మేలగుసౌఖ్యము లెప్పు డబ్బునో
మానిని యింతలోన నవమన్మథుఁ డెంత యలంచునో కదే.

వ. ఈర్ష్యాహేతుకం బగు విప్రలంభం బెట్టి దనిన—

ఉ. ఏమని యెన్నవచ్చుఁ గమలేక్షణుచేతలు నాకు నిచ్చట౯
ప్రేమ నటించి పోయి పరభీరుత భీరును నొయ్యఁ జేరి పో
రామి యొనర్పఁ జొచ్చె నుడురాజముఖీ కనుఁగొంటె యింకఁ దా
నామెగ మెల్లఁ జూచుఁ *దగునా తన కీకపటప్రయోగముల్.

క. విరహాఖ్యానహేతుకం బగు విప్రలంభం బెట్టి దనిన.

ఉ. తానును నేను గూడి విరిదమ్మికొలంకులపొంతఁ బుష్పితా
నూనరసాలసాలములయొద్ద లతాసదనంబులందు నిం
పూనఁగ సంచరించుగతు లుల్లమునందుఁ దలంపఁ బాడిగా
దే నలినాక్షుఁ డేల చనుదేఁడు సఖీమణి యేమిచేయుదు౯.

వ. ప్రవాసహేతుకం బగువిప్రలంభం బెట్టి దనిన-

చ. మధురకు నేగుచుండి మధుమర్దని నన్గనిపోవఁ బాపమే
బుధనిధి యిప్పు డేల కొనిపోవు నటంచు మది న్వియోగతో
యధిఁ బడి గోపకాంత భయమందు; ముకుందుఁడు నవ్వఘాటియే
విధమునఁ దూలునో వ్రజవీధులనంచుఁ దలంచుఁ గూరిమి౯.

క. ఇస్థల మఱియును నొక్కను, తన్నునఁ గరుణాత్మకాభిధానం బన ర
మ్యస్థముమానాఖ్యవియో, గమ్మునసం గృతుల రెండుగతులై యుండు౯.

క. వనితపరోక్షంబునఁబతి,యును బ్రియుని పరోక్షమునఁ బయోజాక్షియు రో
దన మొనరించుట వర్ణిం, చినఁ గరుణాత్మకవియోగశృంగార మగు౯.

—। ఉదాహరణము ।—

చ. జగమునఁ బుష్పదామకము చంపెడి దయ్యును నాయురర్థిని
దగిలి యిదేల చంపదు నితంబిని నేటికిఁ జంపెనో విషం
బగు నమృతంబు నొక్కసమయంబున నావిషము న్సుధారసం
బగు విధిచేత లిట్టివి గదా యని ప్రాజ్ఞ నజుండు నవ్వఁగ౯.

ఉ. ఎక్కడికేగితే మదన యింకఁడు గందఁడు శూలిచేత నిం
కెక్కడ నింత పుట్టె నని యెప్పుడ నింత యెఱింగి యక్కరా
మక్కువ లుప్పతిల్లుటలు మాని శిలాప్రతిమావిమానత౯
మిక్కిలి వాసి గాదె తరుణీతరుణావలి నీవు లేనిచో౯.

క. మానిని పతియెడ నేమిట, నేని యతని గవియనొల్ల నే నని మిగులం
బూనినయునికికి వర్ణన, మానాఖ్యవియోగ మనఁగ మహిలోఁ జెల్లు౯.

---

* దగు వాతని కీ.

ఉ. మానము యూఁది నేనతని మానితిఁ బొమ్మని పాసియున్నచోఁ
దానును మోసపుచ్చి సతతంబును గృష్ణుని తోడిగోష్ఠికి
న్మానస మేల పోవు తుది నన్నును బాదుగదల్చునో కదా
వానిచలంబె చెల్లు నని వందుఁ దలోదరి సంశయంబునన్.

వ. మఱి ద్వాదశావస్థ లెట్టి వనిన:

క. అరయఁగ శృంగారం బం, కురితము మఱి పల్లవితము కుసుమిత మనఁగాఁ
బరువడి ఫలితంబును నై, పరఁగు నవస్థాంతరములు పంద్రెం డగుచున్.

వ. కొందఱమతంబున దశావస లనియుం జెప్పఁ నవి యట్లుండెఁ గామశాస్త్ర నుసారంబు లగుద్వాదశావస్థ లెట్టి వనిన చక్షుఃప్రీతి, మనఃసంగంబు, సంకల్పంబు, ప్రలాపిత, జాగరంబు, కార్శ్యంబు, అరతి, లజ్జాత్యాగంబు, సంజ్వరము, ఉన్మాదంబు, మూర్ఛనంబు, చరమంబు నాఁ బరగు వీనిలక్షణంబున కుదాహరణంబులు.

క. ప్రియు నాదరమునఁ జూచుట, నయనప్రీతియగు, మఱిమనఃసంగమగుం
బ్రియుదెసఁజిత్తమిడుట; ని,శ్చయముగఁ బ్రియువలనికోర్కి సంకల్పమగున్.

చక్షుఃప్రీతి కుదాహరణము—

చ. విమలకపోలభాగముల వెన్నెలనిగ్గులలీల మందహా
సములు నటింపఁ గన్గొనలచాయఁ దటిల్లత లంకురింప దే
హము హరినీలరత్ననివహద్యుతితోఁ దులఁదూఁగ సర్వలో
కము నలరించుశౌరిఁ బొడగంటి సఖీ ధ్రువపట్టణాధిపున్.

మనస్సంగతి కుదాహరణము—

చ. భ్రమరము కమ్మదేనియలు పాయలుగ్రోలుచుఁ దత్ప్రసూనగు
చ్ఛములఁ బ్రసక్తమై వెలయుచాడ్పున నాహృదయంబు చూచితే
కమలదళాక్షి యాదవశిఖామణిభవ్యగుణామృతప్రవా
హముననె యోలలాడుచు నొకప్పుడు నన్నుఁ దలంప దేమియున్.

సంకల్పంబున కువాహారణము—

ఉ. త్రిప్పులఁ బెట్టి నన్నిటు రతిప్రియుబారికిఁ ద్రోచి నెమ్మదిం
గొప్పునఁ గమ్మక్రొవ్విరులకు న్మధుపంబులు సందడింపఁగా
నొప్పులకుప్పయై ధ్రువపురోజ్జ్వలవీథులఁ గ్రాలుశౌరి నే
నెప్పుడు చూతునొక్కొ మెఱుఁగెక్కినచూపులు చౌకళింపఁగన్.

క. వెలయఁగఁ బతిఁ గొనియాడుట, తలఁపఁ బ్రలాపిత; మనోవ్యథంబొరలుచుఁ గో
మలి కనుమూయమి జాగర, మలఁత తనుత్వంబు కార్శ్యమనియెడు పేరన్.

ప్రలాపిత కుదాహరణము—

చ. రసికుఁడు దానశోభి మధురప్రియభాషణశాలి సంతతో
ల్లసితముఖారవిందుఁడు కళానిధి సౌమ్యుఁడు యౌవనద్యుతిం
బసగలవన్నెకాఁడు ఘనపట్టణనాయకుఁ డంచు జాణ లిం
పెసఁగఁగఁ బ్రస్తుతింతురు గదే యతఁ డేటికి రాఁడు నెచ్చెలీ.

జాగరమున కుదాహరణము—

చ. గెలిచితి నెట్టకేల కరిగెన్ దిన మంచు మదిం దలంపఁగా
నొలసినయీనిశాసమయ ముత్పలబంధునిఁ దెచ్చె వాఁడు వె
న్నెల వలవైచె మీఁద రమణీ యొరసె స్మరువింటినారి య
న్నలినదళాక్షుఁడుం దడసె నా కిటఁ గంటికి నిద్ర వచ్చునే.

కార్శ్యమున కుదాహరణము—

ఉ. నీదగు లీల యద్భుతము నీరజలోచనునంగుళీయకం
బాదట సందిదండ యగునా మహి నెవ్వరికైనఁ గానుమం
జేవ యనంగ దేహమును జేదగితెం దుది నింక నీమనః
ఖేదము మాను మమ్మ యెఱిఁగించెద నింతయుఁ గైటభారికిన్.

క. వరుని దెస వేడ్క యుడుగుట, యరతి; నిజాచార మెడల నందిన ప్రేమ
త్తిఱి లజ్జాత్యాగ; మనా, స్మరపరితాపంబు పేరు సంజ్వర మయ్యెన్.

అరతి కుదాహరణము—

ఉ. కైరవబంధుబంధురవికాసవిలాసము లేల మందసం
చారిత నొప్పు నమ్మలయశైలసమీరము లేల యొప్పునీ
కీరముపల్కు లేల పరికింపఁగ నవ్వనలీల లేల శృం
గారము లేల నాకుఁ జెలి కంజదళాక్షుఁడు రాక తక్కినన్.

లజ్జాత్యాగమున కుదాహరణము—

చ. అలికులవేణి యేది సమయంబుగఁ జేసిరి మున్ను భూమిలో
లలనలకెల్ల నీవది యలంఘ్యముగాఁగఁ దలంపుమమ్మ పూ
విలుతుని చేతలంగలఁగి వెఱ్ఱొకత్రోవలఁ బోకుమమ్మ నీ
తలువడి చూడుమమ్మ కమలేక్షణుఁ దెచ్చెద నింతలోపలన్.

సంజ్వరమున కుదాహరణము—

చ. చెలులు ప్రయత్నపూర్వముగఁ జేయుచునున్న హిమోపచారముల్
తలఁపఁగ వహ్నులో యొఁ బరితాపభరం బుడుపంగఁజాలు నీ
యలఘుచికిత్స యొండెఱుఁగ మచ్యుత నీకరుణామృతంబు పైఁ
జలికి లతాంగికిం దనుపుసేయఁగదే యిఁకె నీకు మ్రొక్కెదన్.

క. చేతనము నచేతనము, న్నాతతముగ నేరదేని యది యున్మాదం;
బే తెలివియు లేనిది మూ, ర్ఛాతిశయము; చరమయత్నమది చరమమగున్.

ఉన్మాదమున కుదాహరణము—

చ. చెలులకు నేటికిం బ్రియము సెప్పఁగ నే నుదకంబు వోసి కో
మలముగఁ బెంచినట్టియెలమావికిఁ జెప్పినఁ బోయి రావె పెం
దలకడ నొంటిఁ బో వెఱతుఁ దా నని పల్కఁ దోడువంపనే
లలితలతావితానము నిలాధరుపాలికి దూతవృత్తికిన్.

మూర్ఛ కుదాహరణము—

చ అతులతపఃప్రభావమహితాత్ములకైనను గానరాని య
చ్యుతుఁడు లతాంగి నెమ్మనము సొచ్చి సుఖస్థితి నున్నవాఁడు నేఁ
డతని భజింత మంచు శ్రవణాదులు దద్గతవృత్తి నుంట నా
యతివ సఖీజనంబు భయమందఁగ నున్నది నిశ్చలాకృతిన్.

చరమ కుదాహరణము—

చ. పడుచనొ పెద్దనో యలరుఁగ్రాయము నొంది యశోద నెయ్యపుం
గొడుకు భజింపలేని బ్రదుకున్ బ్రదుకా యది యేల నాకు మా
మిడిచిగు రేమి బోఁతి యటమీఁదట వెన్నెల యెంత నవ్వన
న్నడపు మనోభవుఁ జేపఁగ సహింతునె బోటి యనాథచాప్వనన్.

క. చరమదెసకు లక్ష్మీ మిత్రరసి యెఱుఁగవలయుఁ గాని యవస్థ సతికిం
బురుషునితోడి సమాగమ, పరితోషము చెప్పవలయు భవ్యార్థముగన్.

ధన్యత కుదాహరణము—

చ. పవడముమీఁదఁ గస్తురి యిభస్ఫుటకుంభములందు నంకుశ
ప్రవిహితరేఖ లామెగువ భావజసూత్రసితక్షతంబు లీ
యువతికి భూషణస్ఫురణ నొప్పుచునున్నవి చూడరమ్మ మా
ధ్రువపురినాథుమన్ననఁ బ్రహృష్టతఁ బొందిన చిహ్నలన్నియున్.

వ. మఱి సంభోగవిశేషం బగు పంచవిధశృంగారం బెట్టిదనిన:—

క. శృంగారభంగు లైదుతె, ఱంగులు వాగ్విలసనంబు రహి నైపథ్యం
బంగక్రియ*సంకీర్ణము, సంగతముగ మిశ్రమనఁగఁ జనుఁ గంసారీ.

గీ. తలఁప వాగ్వృత్తి సంకీర్ణములును క్రియలుఁ
బరఁగు నొక్కొక్కవిధము నైపథ్య మైదు
తెఱఁగులై యుండు మిశ్రంబు త్రివిధ మి
ట్లుద్దాతశృంగార మేకాదశాంచితముగ.

క. తనమదిఁ గలసంతోషము, వనజానన తాన చెప్ప వాగ్వృత్తి యగుం
దనచెయ్వులు నెచ్చెలులకు, ననయము గానంగనైన నది క్రియయయ్యెన్.

వాగ్వృత్తి కుదాహరణము—

క. కన్నులపండుగ సుమ్మీ, వెన్నుఁడు, తద్గుణచయంబు వీనుల కమృతం;
బెన్నఁగఁ దత్పరిరంభణ, మన్నిసుఖంబులకు నెక్కు డతివా నాకున్.

అంగక్రియ కుదాహరణము—

క. తొయ్యలిహరికౌఁగిలిఁగని, పయ్యెదచనుఁగవకుమాటుపఱుచుట తగుఁబో
అయ్యధరముపై నంగుళి, మొయ్యనఁ గదియించెఁ జూపకుండుట తగునే.

క. ఎందును నైపథ్యమునకుఁ, జందనభూషాంబరప్రసవములు వేర్వే
ఱొందుఁ జతుర్విధ మొక్కటి, యందంబుగఁ బంచవిధము లై యటు జరుగున్.

అనులేపనశృంగారమున కుదాహరణము—

క. వనితకు హరియొనరించిన, నునుబూఁతలు మకరికామనోహరలిపులం
బనగలియుబాహుయుగళము, దనరును వలిపెంపుఱవికెఁ దాల్చిన భంగిన్.

ఆభరణశృంగారమున కుదాహరణము—

క. యువతీ రత్నాభరణము, లవయవములఁ గలుగొల్పి హరిపరిరంభో
త్సవవాంఛ నిడదు నిఱిచను,గవ నెపమున హారవల్లికలు కంఠమునన్.

వస్త్రశృంగారమున కుదాహరణము—

క. అలఘుకుచకలశయుగళము, లలితోరుద్వయము నుజ్జ్వలస్థితిఁ దనక
న్నులకింపొసఁగవలయునని†, పొలఁతికిఁ గృష్ణుండు జిలుగుఁబుట్టముఁ గట్టెన్.

---

*వాగ్విలసనంబు నైపథ్యంబున్ అంగ్రియ- మూ లము.

†: న్నులకింపొసంగవలయునని తన- మూ

మాల్యశృంగారమున కుదాహరణము—

క. హారికృతకుసుమసముచిత, కరపదకటకంబు లమరెఁ గాంతకు నిందిం
దిరబృందనినదఘుమఘు, కరణము లవి యప్రయత్నకలితము లయ్యెన్.

చతుర్విధశృంగారమున కుదాహరణము—

క. హరివేషము దనయంతః, కరణంబున కెంతప్రియమొ కాని సువర్ణాం
బరమును మణికటకముఁ గస్తూరియును వనమాలికయును సుదతిధరించెన్.

క. నైపథ్యము వాగ్వృత్తియు, నేపారఁగఁ గ్రియయుఁ గూడెనే సంకీర్ణం
బై పరఁగు నెంతు రెంతు న, మీపంబుల నిలిచెనేని మిశ్రము గృతులన్.

సంకీర్ణశృంగారమున కుదాహరణము—

క. దర్పణముఁ జూచి తిలకము, దీర్పఁగ నగవులకు వెనుకడెప నిల్చినఁ దా
నేర్పడఁగని సరసోక్తు లె,లర్ప నతివ లేచి కుచములం గొగిపె హరిన్.

నైపథ్యక్రియాత్మమిశ్రమమున కుదాహరణము—

క. అభినవశృంగారముతోఁ, బ్రభగల జంబీరఫలము బాలకి చేరన్
రభసమున నందికొనియెద, విభగమనా మనవిశంక్రి కనరేగదవే.

వాగ్వృత్తిక్రియాత్మమిశ్రమున కుదాహరణము—

క. హరిమురళీనాదమునకుఁ, గరతాళధ్వనులు చెలఁగఁగాఁ గలకంఠ
స్వరములఁ బాడుచు నాడిరి, గురుతరమోదమున దివ్యగోపిక లెల్లన్.

వ. మఱి భావోదయాది చతుష్టయం బెట్టి దనిన—

క. తనరఁగ భావోదయమును, జను భావశమంబు భావసంధియు బుధరం
జన మగు భావశబలతయు, మునుకొని సంచారిభావములు దీపించున్.

ఉ. ఏ దఁట యొక్క భావ ముదయించు మనంబున నివ్విధంబు భా
వోదయ, ముద్భవించునది యొప్ప శమించుట భావశాంతి, స
మ్మోద మొగిన్ రసద్వయము ముట్టి జనించుట భావసంధి, హ్లా
దవిధేయభావశబలత్వమగు న్బహుభావసూచనన్.

భావోదయమున కుదాహరణము—

క. తెలవాలికకన్నులకో, మ్మెలుఁగులుఁ గుచకలితయును మెచ్చులె హరికి
న్నెలమీన్నై తాఁబేల్లై, వలలె నతం డనిన నింతి వదనము వంచెన్.

భావశాంతి కుదాహరణము—

క. పోలయలుకఁ జేసి భామయుడి, నోలసినకోపంబు చరణయుగళముపైఁ జూ
ష్పులు నిలుపుప్రియునిమదనా, కులత్వమునశాంతిఁబొందె గోపాంగనకున్.

భావసంధి కుదాహరణము—

క. అసురలపై దండెత్తిన, యసిశార్ఙ్గాయుధుని నిశ్చలాంగములను వెం
పెసఁగనుదయించెఁబులకము,లసమపటహానినదములఁ బ్రియావచనములన్

భావశబలత కుదాహరణము—

క. నానోముఫలముసుమ్మీ, శ్రీనిధి ననుఁ జూచి సన్నసేసెఁ గులస్త్రీ
లీనీతి మెచ్చనేర్తురె, మానితిఁబో బ్రదుకుఁ గలదె మదనునిచేతన్.

వ. మఱి రససంకరంబులు (ఎట్టివనిన)—

క. రసములు రెం డొకచోట బె, రసి వచ్చిన నివ్విధంబు రససంకరమై
యొసఁగునుశృంగారముతోఁ,బొసఁగరసములిందుఁ*దెల్లముగరచియింతున్.

శృంగారహాస్యసంకరము —

క. కదలక తమాలపోతము, తుదిఁ గేగి నటించియుండఁ దొయ్యలి కృష్ణా
బెదిరింపకు మెఱుఁగుమ మఱి, కదలక హాసించుఁదయుండి కలకల నవ్వెన్.

శృంగారరౌద్రసంకరము —

క. విహగాధిరూఢుఁడు భామా, సహితముగ గృహీతపారిజాతోజ్జ్వలుఁడై
మహిఁకి నరుదేర వెనుకొను, సహస్రనయనుఁగని కవిసె సక్రోధుండై.

శృంగారకరుణాసంకరము—

క. ఇఱిచనుఁగవలభరంబుల, నఱిగొనులు వడఁకఁ గాళియహ్రదముసతుల్
మొఱలిడుచు వచ్చి కృష్ణుని, యఱికాళ్లం దలలు మోపి రస్రులుదొరఁగన్.

శృంగారవీరసంకరము—

క. నెఱికయు గనయుముఁ బయ్యెద, చెఱఁగున బిగియించి విల్లు చేకొని సురలం
దఱుఁ బొగడ నసురవీరునిఁ, బఱపుదు నని సత్యభామ బాణముఁదొడిగెన్.

శృంగారభయానకసంకరము—

క. పడగలసర్పముపైనీ,కొడు కాడెడు నన్న నందగోపిక కడుఁద
ల్లడమునఁ బెదవులు దడుపుచు, వడఁకె బవనచలితకల్పవల్లియు పోలెన్.

---

*రసము రెండు- మూ,

శృంగారాద్భుతసంకరము—

క. నున్నని తమాలలతపై, నున్నది గిరియుగము మీఁద నుడుపతి యటమీఁ
దన్నిబిడతిమిర మనఁగాఁ, జెన్నగు వ్రజవనిత శౌరిఁ జేరి భజించెన్.

శృంగారశాంతసంకరము—

క. ధ్రువునకు దివిజయువతులా, త్మవిలాసముఁ జూపవచ్చి తద్విమలతపః
శ్రవణంబున నందఱు వీ, తవికృతులై చనిరి పేదతరుణులపోలెన్.

రౌద్రబీభత్ససంకరము—

క. భ్రూలత ముడివడఁ జక్ర, జ్వాలలు నిగుడంగ నండజధ్వజుఁ డార్చెన్
గీలాలమాంసఖండక, పాలమయము చేసి నసురభటసైన్యములన్.

క. అరయంగ మఱియు రససం, కరము లిటులు విస్తరింపఁ గలుగును మహిస
ర్వరసాంతరములయందును, విరోధరసమొకఁడు దక్క విస్రుతకృతులన్.

క. అప్రతిమంబగు శృంగా, రప్రకరణ మిట్లు భాసురంబయ్యె నితాం
తప్రౌఢి నొనర్చెద లో, కప్రీతిగ నింక నాయకప్రకరణమున్.

క. స్రువపురినాథుఁడు దివిజ, ప్రవరకిరీటతటరత్నరంజితనిజపా
దవిమలపీఠుఁడు భూగో, లవిభుఁడు రక్షించు మమ్ము లాలితకరుణన్.

గద్యము:-ఇది శ్రీవాణీవరప్రసాదలబ్ధ వాగ్వైభవ తిక్కనామాత్యసంభవ సుకవిజనవిధేయ అనంతనామధేయప్రణీతంబైన రసాభరణంబునందు శృంగారవిశేషంబులగు నవస్థాంతరముల విధంబులును ద్వాదశావస్థల విధంబును బంచవిధశృంగారంబును భావోదయాదిచతుష్టయంబును రససంకరంబుల తెఱంగును శృంగారప్రకరణంబునన్నది తృతీయాశ్వాసము.

శ్రీరస్తు.

రసాభరణము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీనాయకుఁ డఖిలధరి, త్రీనాయకుఁ డగ్గణాదిసేయమునిశ్రే
ణీనాయకుఁ డీస్తవనగ,రీనాయకుఁ డెలమి నాదరించును మమ్మున్.

వ. నాయకప్రకరణం బెట్టిదనిన, నాయకత్వంబు ప్రధాననాయకులు, సర్వరససాధారణనాయకులు, కేవలశృంగారనాయకులు ననంగాఁ ద్రివిధం బై పరఁగె నందుఁ బ్రధాననాయకుండు కావ్యాలంకారవ్యస్తుండు గావున నిక్కడ నున్న యితరభేదంబుల వివరించెద.

— సాధారణనాయకులు —

క. ఎలమి నుదాత్తోద్ధతులన, లలితుఁడు శాంతుండు నాఁ గలుగు నాయకులి
వ్వల ధీరపూర్వ లనువా,రలు నలువురు వారు సర్వరససామాన్యుల్.

అందు ధీరోదాత్తుఁడు—

క. భూరికృపామృతరసవి, స్తారుఁడు ధీరుఁ డతిసత్త్వధనుఁడు మహాగం
భీరుఁ డధికధరుఁ డనఁగా, ధీరోదాత్తుండు సంస్తుతికిఁ బాత్రుఁ డిలన్.

ఉదాహరణము—

క. తనుఁ బొగడ సహింపఁడు శ,త్రుని నైనం దెగి వధింపఁ దొడఁగఁడు ముదమున్
గినుకయుఁ దోఁపఁగనీఁ డా,ననమునఁ గీర్తిసుభగుండౌ నర రఘుపతి దాన్.

ధీరోద్ధతుండు—

క. సులభక్రోధుఁడు మాయా, జలనిధినావికుఁడు దర్పసామర్థ్యయుతుం
డిలఁ జాపవృత్తుఁ డనఁగా, వెలయును ధీరోద్ధతుండు విపులఖ్యాతిన్.

ఉదాహరణము—

క. రక్షసులు మీరు మీకుడు, రక్షసులై నిలిచి రిపుడు రాముని బాహుల్
చిక్కితిరి పొండనుచుఁ గపు,లక్షజముగఁ గెడపుమరు దశాస్యుని బాళ్ళన్.

ధీరలలితుఁడు—

క. వివిధకళానిపుణుఁడు సుఖ,నివహంబులతో ననంబు నిశ్చింతుఁడు నా
నవనిఁ బచరించు నాతఁ డ,లవునం బొగడొందు ధీరలలితుం డనఁగన్.

ఉదాహరణము—

చ. అనఘుఁడు ధర్మసూనుఁ డఖిలావనికిం బతియయ్యె మత్సుతుల్
సునిశితశస్త్రజాలాజిముఖశూరులు భారములేదు నాకు నీ
యనిమిషభూరుహం బభిమతావహ మంచు వధూసమేతుఁడై
మనమునఁ జింత వంత యణుమాత్రము లేక సుఖించు శౌరిదాన్.

ధీరశాంతుఁడు—

క. ధీరుఁడు ప్రసన్నచిత్తుఁడ, పారకృపాన్వితుఁడు నాఁగఁ బ్రస్తుతుఁ డగుచుం
కేసుహాభవకులజనితుం, డారయఁగా ధీరశాంతుఁ డన విలసిల్లున్.

ఉదాహరణము—

క. హరిచేతఁ గుచేలత్వం, బరుదుగఁ బాసియు సంపదాఢ్యుండై సు
స్థిరతఁ గని శాంతభావముఁ, బోరసి సుశీలుఁ డన విప్రపుంగవుఁ డొప్పెన్.

—। నాయకనాయికాప్రకరణము ।—

క. ఒనరఁగ శృంగారరసం,బున కాశ్రయణంబు గాన బుధులెల్లను మే
లనుసరణిగ నొనరించెద, ఘననాయకనాయికాప్రకరణం బెల్లన్.

క. అనుకూలుఁ డనఁగ దక్షిణుఁ, డనఁ ధృష్టుండనఁగ శఠసమాహ్వాయుఁ డనఁగా
మును చతురత గలశృంగా,రనాయకులు వీరి నల్వురం దెలియనగున్.

అనుకూలనాయకుని కుదాహరణము—

ఉ. లేరె పదారువే లనఁగ లెక్కకునెక్కినరాణివాసముల్
శౌరికి వారితోఁ బ్రియము చాలఁగఁ గల్గుట సత్యభామకున్
భూరివిశేష మవ్వనితపుణ్యమొ చక్రికృపానమృద్ధియో
యారయఁ బోరిపాత మిల నన్యులకు న్ననుకూలనేర్చునే.

దక్షిణనాయకుని కుదాహరణము—

ఉ. హారము లిచ్చె నాకుఁ జెలి యారతిరాజగురుండు నాకుఁ గ
స్తూరిక యిచ్చె నాకు మధుసూదనుఁ డంగర మిచ్చె నాకుఁ గే
యూరము లిచ్చె నాకు జలజోదరుఁ డీపువుదండ నాకు శృం
గారరసేశుఁ డిచ్చె నని కౌతుకమందుదు రెల్లవేతలున్.

ధృష్టనాయకుని కుదాహరణము—

చ. చను నెడపిన్నదాన ననుఁ జాయలు వల్కకు వేఁటసన్నమూ
వసతరువల్లికాకుసుమవాసనగంధము కంటకాగ్రసం

జనితము లీస్త్రణంబులు గ్రచండపు కొండ చెమర్చుటల్ సతీ
ఘనముగ మోవి గందుట తగ న్వెను శంఖరవం బొనర్చఁగాఁ.

శఠనాయకుని కుదాహరణము—

చ. చెలియ యిదేలొకో చెవియుఁ జెక్కు నెఱుఁగకయుండ నిన్ను నోఁ
బలికెన శౌరి యిట్లలుగఁ బాడియె నొచ్చిన నోరఁబల్కుఁ డ
వ్విలసితమూర్తి నిన్ను నొకవేళ హితంబుగ నొయ్యఁబల్కుటల్
గలిగెనెయేని వెల్లవిరిగాఁ గలహించిన నాఁడకే యెరుఁగ్.

క. వరనాయకులకు నుచిత, స్మరలీల విటుండు పీఠమర్దనుఁడును నా
గరకుఁడు విదూషకుండును, సరయఁగ విశ్వాసు లగుసహాయులు ధరణిఁ.

ఉ. మంచితనంబున న్విభుఁడు మానుని నాయకునంతవాఁడె యె
క్కించుకవెల్తి నాయకునహీనగుణంబులఁ బీఠమర్దుఁ దా
మించుగఁగూర్చ విప్పఁగలమిత్త్రుఁడు నాగరకుండు లీల న
వ్వించు విదూషకుండు గడువేడుక నాయకనాయికాదులఁ.

క. నాయకులసలలితాభి,ప్రాయంబునఁ దత్సహాయభంగులు దెల్లం
బైయలరు నాయికలను స,హాయుల నటఁ దెలియవలయు నది యెట్లనినఁ.

—। నాయికాలక్షణము ।—

క. ధరణి స్వకీయ యనంగాఁ, బరకీయ యనంగ వెండి పణ్య యనంగాఁ
బరఁగుదురుమూఁడు తెఱఁగుల,వరసతియుఁబరాంగనయునువారస్త్రీయుఁ.

చ. పెనిమిటి కిష్టమైనపనిఁ బ్రీతినొనర్చు నొకప్పుడేని తాఁ
బెనిమిటిమీఁది మాటలును బెట్టిటియిష్టముగాని యాత్రలో
నునుపదు సాధ్వి, వెండి ప్రియు మొందును జారిణి జారుఁడబ్బినఁ,
మును ధనమెల్ల మ్రింగి పెడమోమిడుఁ బణ్య విటుండు వచ్చినఁ.

స్వకీయ కుదాహరణము—

ఉ. ఏ నడపాడఁ చుండఁగ నుపేంద్రుఁడ నీమటుఁదల్సుమీ నినుం
గాని వరింప నొల్ల దని గారవమొప్ప మదంబ పల్కులే
లా నిజమా నె యంచు నను లాలనచేసిన భావమూర్తిలో
నే సలఁ డన్నపానుపున కేగెడువేళఁ దలంతునే సఖీ.

పరకీయ కుదాహరణము—

ఉ. అత్తయు నూరలేదు మగఁడా మఱిమందకుఁబోయి రాఁడు నే
నిత్తఱి నొంటి నుంటు దనియేఁ జనుదెంచితిఁ గృష్ణరాయ నీ
చిత్తమెఱింగి మూలదెసఁ జీఁకటి దాఁచినదాన వెన్న గో
డొత్తననుండి యేల నను నూరకె చూచెదు తొంగిచూపులన్.

పణ్య కుదాహరణము—

ఉ. వేసరఁ డింప రాఁదొడఁగె వెన్నుఁడు నీవును నమ్మురారికైఁ
జేసితికూర్మి మాను మనిచెప్పితిఁ జిల్కకుఁబోలె నెప్పుడున్
గాసి యొనర్చితే కుడువఁ గావిగొనం బడవెల్ల మాని నీ
వాసరపీరుహాక్షునకు నాలవుగా దొరకొంటె కూఁతురా.

క. మున్నొకని యధీనముగా,కున్న రమణి నొరులెఱుంగకుండ రమించున్
మిన్నక యెవ్వఁడతని కా,కన్నియ పరకీయయట్లకా నెన్నఁబడున్.

ఉదాహరణము—

ఉ. కన్నియ నేను నన్నుఁ దమకంబున నేటికిఁ గొంగుపట్టె దా
సన్నఘనక్షమాజముల చక్కిఁ జరించెద రల్లవారె మా
యన్నలు మానుమాను మని యల్లనఁ బల్కఁగ బుజ్జగించుచు
న్వెన్నుఁడు గోపకామిని నవీనసుఖాంబుధిఁ దేల్చె నేర్పునన్.

క. తొలితొలి ముగ్ధయనంగా, నలరిన మధ్యమయనంగ నటఁ బ్రౌఢయనం
జెలువగు యౌవనవయసునఁ, గలిగిన సంకేతనాయికలు మువ్వురొగిన్.

ముగ్ధ కుదాహరణము—

మ. హరిఁ జూచెం దరుణీలలామ నతవక్త్రాంభోజ మొప్ప న్నధా
కరరేఖం బురణించుఫాలమున రంగద్భృంగసంఘాకృతిం
గురులాడం గ్రముకంబుల న్నిగుల వక్షోజాతముల్ వ్రీడయుం
బెరలోనిల్చు సువర్ణపుం బ్రతిమ భాతి న్ముగ్ధభావంబునన్.

మధ్య కుదాహరణము—

మ. నడపొప్పు న్మరిపంబుతో నయనకోణంబు ల్మెఱుంగెక్కఁగా
నొడువు ల్దేనెల సీనఁగా నులియఁ గానుండఁగె చన్దోయి మో
రెడుపండ్లం దెగడంగ నంగన మురారిం జూచెఁ బ్రేమంబు గ
ప్పెడు సిగ్గు న్మఱి సిగ్గుఁగప్పెడు మనఃప్రేమంబు సంధిల్లఁగాన్.

ప్రగల్భ కుదాహరణము —

చ. పొదుపై వ్రుత్తనితంబ మొప్పఁగఁ గుచంబుల్ క్రొవ్వి యొంటొంటితోఁ
గదియం గుంకుమపంకరేఖ నొసలం గన్పట్టఁ బ్రద్యుమ్ను ను
న్మదభద్రేభముభంగి బింకమునఁ గన్దజస్మితాలోకనం
బొదవం గృష్ణునిఁజూచె నిందుముఖి ప్రేమోత్సాహ ముప్పొంగఁగన్.

ప్రౌఢ కుదాహరణము—

మ. ధరనస్త్రస్తనభారము న్విమలసత్క్రీడాప్రియుక్ రంజితా
ధరబింబంబును భ్రూలతానటన సౌందర్యంబు నుత్సంగగా
ఢరతాసక్తియు నూర్ధ్వసంగమనిరూఢత్వంబునుం గల్గు నం
బురుహామోదిని చూచెఁ గృష్ణు నసితాంభోభృత్సమశ్యామునిన్.

లోల కుదాహరణము—

మ. అలఘుశ్రోణియు లంబమానపృథుఘోరాకారము న్నాభిదే
శలుఠద్దీర్ఘకుచంబులున్ ఘటసదృక్షస్థూలతుందంబు నై
పలుమాఱు న్నిదుఁడీఁగె నవ్వ నగుచుం బాహాగ్రముల్సాఁచి చి
ట్టలు వెట్టు న్విటుమోముపై జరఠ కష్టం బిట్టిది న్వేశ్యయే.

గీ. బాల్యమునుయౌవనంబును బ్రౌఢతయును, లోలభావంబుగల హృద్విలోచనలకు
డెందమునయందు నింపు పుట్టింపఁజాలు, నట్టివశ్యావిధానంబు లెట్టివనిన.

క. బాలకి మురగించుట తాం,బూలంబుల సురభిగంధపుష్పంబులఁ జి
త్రాలోకనభాషణముల, శాలీమృదులాన్నపాన సన్మానములన్.

ఉదాహరణము—

చ. కలపముగూర్చి మైపలఁదుఁ గమ్మనిపూవుల దోఁపుఁ గొప్పునన్
ఫలరసభక్ష్యభోజ్యములఁ బానములం బరితృప్తి చేయుఁ ద
ప్పులపిసఁ జెక్కుటద్దముల మోపు ముఖాబ్జము కామతంత్రముల్
మెలపుగఁజూపుఁ బాయవశమే హరి నాయబలాలలామకున్.

క. హారంబుల నానాలం,కారంబుల వివిధసురతకౌశలముల ర
మ్యారామక్రీడల నిం,డారిన జవ్వనపుటింతి యలరుం బతికిన్.

ఉదాహరణము—

ఉ. హారము లున్నతస్తనములం దొడఁగూర్చు రచించుఁ బెక్కులం
కారము లంగకంబులఁ దగ న్వనలీలల నిం పొసర్చు వీ

గారుచిఁ జూపు నాత్మరతినైపుణభేదములం బెనంగు నీ
శౌరి లతాంగి యూవనము సర్వము నీవిభుచేతఁ జిక్కదే.

క. మక్కువ లొదవెడుపలుకులఁ, డక్కరియలుకలను బహువిడంబాబులఁ బెం
పెక్కినసురతప్రచురతఁ, జిక్కఁజుమీ ప్రౌఢయైన చెలువయుఁ బతికిన్.

ఉదాహరణము—

ఉ. మక్కువలూరఁ దేనెలగు మాటలు పల్కి నహర్నిశంబు నో
క్కొక్కనెపంబుమై నలిగి యుల్కలికిం దమకంబు తన్వయు
న్నిక్కిలి సేయు నొండొరుల మెచ్చని గాఢరతప్రవీణత
త్రక్కకచూపు శౌరి మిగులంగలదే మహినెట్టి ప్రౌఢయున్.

క. ప్రియములుపలికినఁ జాలును, నయమున నొక్కింత చూచినంజాలును స
న్నయచాలుఁ గరాంబుజముల, నయమున మిన్నందు లోలరతిసౌఖ్యమునన్.

ఉదాహరణము—

చ. కనుఁగొనినప్పు నాదరము గన్గొనయట్టుల యంతికస్థలం
బున వసియించు వామకరపుష్కరసంజ్ఞయొనర్చు మిన్నకై
నను దలపెట్టు హాస్యవచనంబులు యాదవరాజుపాలి కే
మని చను లోల ప్రీతియగునా కడిమోయినపుష్ప మెయ్యెడన్.

సీ. ఇంక శృంగారనాయికలునా నెనమండ్రు తెఱవలుగలరు స్వాధీనపతిక
వాసకసజ్జికాహ్వాయ విరహోత్కంఠితాఖ్యాన విప్రలబ్ధాభిధాన
ఖండితోచితనామ కలహాంతరిత ప్రోషితప్రియ యభిసారికాప్రసిద్ధ
వీరు మన్మనుని దిగ్విజయలక్ష్ములు వీరలకు నాయకానుకూలంబునందు
దాసి దూతి బోటి దాదికూఁతురు పొరుగింటివనిత యెన్నియేని యొక్క
ముద్ర దాల్చియున్నముగ్ధియ శిల్పిని, స్వవశ తత్సహాయ లవనియందు.

క. పతిచేనెప్పుడు నుపలాలితయగు స్వాధీనపతిక, లెస్సగ సదన
స్వతనువు లలంకరించును, క్షితి వాసకసజ్జికాఖ్య చెలువునిరాకన్.

స్వాధీనపతిక—

క. మురహరుని యురఃస్థలి సుస్థిరమై యవ్విభుసముల్లసితదరహసిత
స్ఫురితవచనామృతాదులఁ, బొరయుచు సుఖియించుచుండ్రఁ బొల్తురెవనితల్,

వాసకసజ్జిక—

క. హరిరాకకు నిచ్చలు మం,దిర మొప్ప నలంకరించు దేహమునం గ
స్తురి సురతరుకుసుమంబులు, సిరసునఁ దగ సత్యభామ చెలువగుచుండున్.

క. విరహోత్కంఠిత యమునది, వరునితడవు సైఁపలేక వగనొందు; నధీ
శ్వరుఁ డిక్కకు రాకుండిన, భరపడునది విప్రలంభ భావజుచేతన్.

విరహోత్కంఠిత—

క. మంద కడుదూర మాగో,విందుఁడు రాఁడేల యనుచు విరహాతురతం
బొందె యొకగోపకామిని, చందమునఁ బ్రార్థించుఁ బ్రాణసఖులం దలఁచున్.

విప్రలబ్ధ—

క. సంకేతస్థలమునకుం, బంకజదృశుఁ డేలరాఁడు భయభీతుల నే
వంకఁ గరుశింపఁబోయెనో, యింకేమన నచ్చుఁదలఁపఁడే మదనార్తన్.

క. ఇతర దెస రాత్రి రతించి,హిమ్మతుఁడగుపతి తేపుగని సహింపనియది ఖం
డితయగుఁ; గలహాంతరి తన,పతి నవమానించి పిదపఁ బరితప్త యగున్.

ఖండిత—

క. మనసిజశరహతమగు నా,మనసది నీకెఱుఁగరాదు మాధవ యీరే
నను సోఁకిన మదనాయుధ,తనుత్రాణముల నిపుడె చూపెఁ దాపముచాలన్.

కలహాంతరిత—

క. కోపించి జనార్దను నే,లాపక్లిష్టి నపుడు వీనులకు నహితముగా
నోపడఁతి యిపుడు మదనుని, కోపము సైరింప నాకు గోచర మగునే.

క. ఒకదేశమునకుఁ దననా,యకుఁ డేగినఁ జిన్నవోవునది ప్రోషితభ
ర్తృక; నిలుపోపక ప్రియునో,ద్దకుఁ జను నభిసారికాభిధాన తలంపన్.

ప్రోషితభర్తృక—

క. మధురకు నేగెం జెలియా, మధుసూదనుఁ డింక నేఁడు మగుడుటయెపుడో
మధుమాసకీరకోకిల, మధుకరతతు లేపురేఁగి మదనుని గూడెన్.

అభిసారిక—

క. అందెలు దొడిగితి నీవు ము,కుందునియున్నెడకు నరుగఁగోరి లతాంగీ
పొం దెఱుఁగ వేకదా నీ,కుం దెరువున నివియ తోడికొండీలుసుమీ.

స్వాధీనపతిక కుదాహరణము—

చ. అలయక తీర్చుఁ గుంతలము లందముగాఁ దిలకంబు దీర్చుఁ బు
వ్వులు తుఱుమొప్పఁబెట్టుఁ దొడవుల్తొడుగు న్నకలాంగకంబుల
న్వలు వమరంగఁగట్టు శుకవాణికి వేణుధరుండు కూర్మి ని
చ్చలుఁ జెలియా యిటేని దొలిజన్మమునం దిది యేమి నోఁచెనో.

వాసకసజ్జిక కుదాహరణము—

చ. సుదతి నిజాస్యదీధితులు సోఁకి కరంగువిహారగేహముల్
పొదలుశరీరవాసనలఁ బొంపిరివోవఁగఁజేసె పానుపు
న్మృదువుగఁజేసి క్రొవ్విరుల మేను నవీనవికాసలక్ష్మికా
స్పదముగఁజేసె నీదగుప్రసన్నసమాగతిఁ గోరి యచ్యుతా.

విరహోత్కంఠిత కుదాహరణము—

ఉ. కోమలి కృష్ణుఁ డేమిటి కొకో తడవుండె నతండు సత్కళా
ధాముఁడు కావ్యగీతరసతత్పరుఁడై యట నిల్వఁబోలు నేఁ
డే మియు లేదు నిన్నచటి కే మని పంపుదు వేఁడికొందు నా
కామునిఁ గన్నవాఁ డతఁడు గాన రయంబున వచ్చు వానిచేన్.

విప్రలబ్ధ కుదాహరణము—

ఉ. వ్రేతలఁ జిక్కులంబఱుపు వెన్దరికాఁ డిదె ప్రొద్దువోయె సం
కేతనివాస మస్రుల నొగిం దడుపంబడియున్ దురాశలే
లే తనలాగు గంటిమిగదే పద క్రమ్మఱఁ బోద మంచు న
బ్జాతదళాక్షి యారెలుఁగుపాటునఁ దూలుచుఁ జెప్పెఁ బోటితోన్.

ఖండిత కుదాహరణము—

చ. కొమరుఁడ రాత్రి యెక్కడనొకో విహరించితి నీకు నాకుఁ బ్రా
ణము లరయంగ నేకమని నమ్మఁ బ్రియంబున నీవు పల్కువా
క్యము నిజమయ్యె నీమొదలి యంగభవక్షతము ల్మదీయచి
త్తము నొగిలించె నంచు వనితామణి పల్కు నిశాటభంజనున్.

కలహాంతరిత కుదాహరణము—

ఉ. ఇచ్చు సురద్రుమంబు క్రియ నేమని చెప్పినఁ గోపుసేయఁ డే
యొచ్చెము లేదు శౌరిదెస నూరక నీ విట నెగ్గులాడి యా

యచ్చునఁ గాముబారిఁ బడి తాహృదయంబు సహింప నేమిట
న్నెచ్చెరవరించు వానికని మిన్నక చింతిలు నింతి నెవ్వగన్.

ప్రోషితభర్తృక కుదాహరణము—

ఉ. మన్ననపాత్రుఁ డైన యభిమన్యునిపెండ్లికి నేఁగి యేలొకో
వెన్నుఁడు తద్దయుం దడసె వేసవి నవ్విభురాక గోరి నా
కన్నులు నెమ్మనంబుఁ దమకంబున నాదెసయంద యుండు నిం
కెన్నఁడు వచ్చునో యని మృగేక్షణ బెగ్గిలుఁ గాముచేతలన్.

అభిసారిక కుదాహరణము—

ఉ. ఈలలితేందుకోమలకు నీడుగఁ బూనితి మన్మథాదండలు
న్మేలుగ వెల్లపుట్టమును నిర్మలమౌక్తికభూషణంబులుం
జాలవె నీరజోదరుని సన్నిధికిం జన నందె లేల కొం
డీలు పదస్థులైనఁ దరుణీమణి కార్యము దప్పకుండునే.

వ. తత్సఖీజనంబులగుణవిశేషంబు లెట్టి వనిన—

క. సారోక్తులు పలుకుచు సం,చారిక హితవృత్తిఁ బలుకుఁ జతురిక మధుర
స్మేరోక్తులు దగఁ బలుకును, సారిక మఱి దూతి పల్కు సంధానోక్తుల్.

వ. మఱి ధీరాధీరనాయికల తెఱం గెట్టి దనిన—

క. తలఁకక ధైర్యము మనమునఁ, గలిగినయది ధీరనాయికానామయగున్
వెలయుచు ధైర్యముచాలని, నలినవిలోచన యధీరనామక యయ్యెన్.

ధీరకుదాహరణము—

క. అలిగినఁ దీర్పక నే మా, అలిగి మనం బరయ ముకుళితాక్షుఁడ నైన
న్నలఁతుక తమకము వారియు, నెలయఁగ నిద్రించు భావ మే మని చెప్పన్.

అధీర కుదాహరణము—

క. అలిగిన కోమలిఁ దీర్పక, తలఁపరయం గపటనిద్ర దాల్చిన మదిలో
నిలుపోపక చో టిమ్మని, నలిపిఱుఁదున నొత్తి చనుఁగవం బ్రియునదిమెన్.

గీ. ప్రియుని నోట లేక పెద్ద భర్జించును, నంతఁ బోక కలఁచు నాగ్రహమునఁ
బరుష యనఁగఁ బరఁగు పంకజదళనేత్రి, యవ్విధంబు దగ నుదాహరింతు

పరుష కుదాహరణము—

ఉ. మాపటివేళ బోటులసమక్షమునం బ్రియు బాహువల్లికల్
కోపమెలర్పఁ బట్టి ప్రియ కూటగృహంబున కీడ్చి బాప్పముల్

పైపయిఁ గ్రిస్సుఁ దొట్రుపడుపల్కులఁ దప్పులు దెల్పి చెప్పి తి
న్నేపనికైన నోరి నిను నింక సహింపను నొవ్వవ్రేయుదున్.

వ. మఱి యుత్తమమధ్యమాధమనాయికల తెఱం గెట్టి దనిన—

—॥ ఉత్తమనాయిక ॥—

క. సముచితభాషణములఁ గో,పమురీతులఁ దత్ప్రసన్నభావంబుల ను
త్తమమధ్యమాధమాఖ్యము,లమరఁగఁ దెలియునది నాయికాంతర మెల్లన్.

క. తీపెసఁగఁ బ్రియము లాడును,గోపము వెలి దోఁపనీను గొనకొని దయితుం
డేపాటి ప్రియముఁ జెప్ప మ,హోపప్రశమ బుఁ బొందు నుత్తమసతి దాన్.

ఉత్తమనాయిక వచనము—

ఉ. వేయునునేల నాకు నరవిందవిలోచన నీదరస్మిత
శ్రీయును నీసుభాషితవిశేషము నీవిలసత్కటాక్షముల్
నీయసమానరూపమును నీమహనీయగుణంబు మన్మనో
నాయక యస్మదీయజననంబు ఫలంబులు గావె యిన్నియున్.

ఆనాయిక కోపము—

చ. పలుకులఁ జెయ్వులం గమనభంగులఁ జూపుల నేవికారముం
దలఁకొననీక పూర్వగతి దప్పక యున్నవధూటి నిమ్ములం
బిలిచి నిజాంకపీఠమునఁ బెట్టి ముఖాబ్జముఁ జూడ బాష్పధా
రలు వెలిపె న్మనోగతనిరంతరకోపము పేర్మి శౌరికిన్.

ఆనాయిక ప్రసన్నత—

శా. ఏతప్పు న్నను సేయ నిందువదనా యింతేల కోపంబు న
న్నేతన్మాత్రునిగాఁ దలంచితఁట వే యేముట్టెద న్నీపదా
బ్జాతం బంచు నొకింత నమ్రుఁ డయినం బ్రాణేశ్వరు న్నేత్రసం
జాతాంభఃకుచకుంభసంఘటితభాస్వద్వక్షుఁ జేసె న్వెసన్.

—॥ మధ్యమనాయిక ॥—

క. మునుకొని ప్రియమును నప్రియ
మును బెరయఁగఁ బల్కుఁ దెల్లముగఁ గోపము చూ
పును విభుని మ్రొక్కు గైకొని
యనుఁగై మఱి తేఱు మధ్యమాంగన ప్రీతిన్.

మధ్యమనాయిక వచనము—

ఉ. అక్కట నీకుఁ గూర్తు నని యందఱుఁ బల్కఁగ నంతవట్టు నే
నిక్కము చేయఁబూని యొకనిం గనువిచ్చియుఁ జూడ నిట్లు నా
మక్కువ నీవెఱింగియును మానవు నీవెడ త్రోవ లింక నే
చక్కనికైన నోరి నిను సైఁపఁజుమీ కడు నొవ్వఁ జేయుదున్.

ఆనాయిక కోపము—

గీ. మోవి యదర బొమలు ముడివడ నెఱ్ఱవి
కన్ను లెసఁగ నొడలు గంప మొదవ
నంగములు చెమర్ప ననుచితోక్తులు వల్కఁ
జెలువఁ దేర్ప నెట్లు సేయుఁ బ్రియుఁడు.

ఆనాయిక ప్రసన్నత—

క. మ్రొక్కఁగ వచ్చినఁ గాళ్లు, ద్రొక్కఁగ జాఁచికొని ప్రియునొసలుఁ మీఁగాళ్లం
దక్కక కదిసిన మదిఁగో, మిక్కుటమగు కోపశిఖి శమించెం బ్రియకున్.

—। అధమనాయిక ।—

క. పతిఁ గడవఁబలుకు నతఁడవ, మతిచేసిన నలుక దక్కు మతి నూరక యా
నతుఁ డైనఁ దేఱ దతఁడు, ద్ధతుఁ డగుటయుఁ గ్రందుపడు నధమకాంతధరన్.

అధమనాయిక వచనము—

క. ఏను బ్రియముఁ జెప్పినఁ గ్రై, కోనేరవు కూళవిద్య కుదుర్చై క్రేవుల్
వ్రానముగఁ బల్కి సచ్చెను, సూనాస్త్రునిచేత ననుచు సుదతి యదల్చెన్.

ఆనాయిక కోపము—

క. పోనని పోము గనుఁగొన, నే నని కనుఁగొందుఁ గోప మెత్తినఁ దగునిం
కేనతని నొల్లఁబొమ్మని, పూనియ పైఁబడుదుఁ గూర్మి బుగ్గిఁగఁ జెలియా.

ఆనాయిక ప్రసన్నత—

గీ. కాంతుఁ డలుక దీర్పఁ గాళ్లపై వ్రాలిన
గానివాని యనుచుఁ గాంత ద్రొబ్బఁ
వాఁడు గినిసి పోవ వడిఁ బాఱి పట్టు రా
కున్నఁ గాళ్లమీఁద నొరగు వనిత.

చాతుర్వర్ణ్యగృహిణులు.

క. చాతుర్వర్ణ్యోదితగృహి, ణీతిలకంబులకుఁ గలుగు నేరుపులును ద
జ్జాతివిశేషగుణంబులు, నాతతముగఁ దెలియవలయు నవి యెట్లనినన్.

క. గరగరికయు గాంభీర్యము, సరసోక్తులు గలుగుఁ గాని సద్ద్విజసతికిన్
సురతకళానిపుణత్వము, దొరకొన దెప్పుడును సిగ్గు దొడవై యునికిన్.

క. బింకము చెలువును ధృతియుఁ గ, డంకయు మచ్చరము గలిగి డాసినచోమీ
నాంకునిదేవికి నెనయై, కొంకక విభుఁ గవయు రాచకోమలి గరిమన్.

క బుడిబుడిమాటలతఱచు, న్వెడబుద్ధులు మలినమైన వేషముఁ గడుఁ జొ
ప్పడియుండుఁ గాని కోమటి, పడఁతికి నేరుపులు లేవు పతిఁ గవయునెడన్.

క. కమ్మలుఁ గడియము గాజులు, నమ్ముడుఁగులుఁ జుక్కబొట్టు నమరఁగ రతితం
త్రమ్ములఁ బస గలిగి ప్రమో, దమ్ము పతికిఁ జేయు శూద్ర తరుణి ధరిత్రిన్.

మన్మథమాహాత్మ్యము.

సీ. శృంగారరాజ్యాభిషిక్తుఁ డుద్యత్కళాచతురుండు మన్మథచక్రవర్తి
యతనిపట్టపుదేవి రతిదేవి పువ్వులరథము వాహనము సారథివసంతుఁ
డాయుధ మిక్షుశరాసన మమ్ములు కమ్మగ్రొవ్విరులు టెక్కెమ్ము మీను
కలకంఠశుకశారికామధువ్రతములు సేనలు దళవాయి సీతకరుఁడు
కృతకపర్వతారామదీర్ఘికలయందు, విడిసి మలయసమీరుండు వేగుఁజూడ
నాకవిభునైనఁ గైలాసనాథునైనఁ, జెలఁగి సాధించు మర్త్యులఁ జెప్పనేల.

క. చూతమశోకంబును జల, జాతము నీలోత్పలము నెసఁగువిరవాదిం
జేతోజాతునిబాణము, లాతఁడు సాధించు వీన నఖిలజగంబుల్.

క. కన్ను లశోకమునకు గుజె, చన్నులు చూతమున కరుణసరసిజమునకుం
జెన్నుగ నురమది దిరిసెము, నున్నతమస్తకము యోని యుత్పలమునకున్.

క. కూడుడిగించు నశోకము, వాడించును మల్లెవిరి వివర్ణత చేయుం
జూడఁగఁ జూతము తలఁపులు, జోడించును దమ్మి చంపిచూపుం గలువల్.

క. వినుతవచనరచనంబుల, ఘనతరముగ నిట్లు నాయకప్రకరణమిం
పున వివిధనాయికావ, ర్ణనసహితంబగుచు నూతనస్థితిఁ దనరెన్.

శా. జానొందన్ శకవర్షముల్ ఋతుశరజ్యాలేందులై యొప్పన
య్యానందాబ్దమునందు మాఘమునఁ గృష్ణైకాదశీభౌమయు

క్తానామామృతవేళ నీకృతి యనంతార్యుండు సమ్యగ్రస
శ్రీనిండన్ ధ్రువపట్టణాధిపున కిచ్చె న్భక్తిపూర్వంబుగన్.

క. తలఁచిన తలఁపు ఫలించును, జెలు లగుదురు శత్రులైన శ్రీగోడఁగూడుం
గలికాలదురితములు దు,ష్పలఁ దూలును ధ్రువపురీశు భాసురకరుణన్.

గద్యము—ఇది శ్రీవాణీవరప్రసాదలబ్ధవాగ్వైభవ తిక్కనామాత్యసంభవ సుక
విజనవిధేయ అనంతనామధేయ ప్రణీతం బైన రసాభరణంబునందు
సాధారణ నాయకచతుష్టయంబుల తెఱంగును జతుర్విధనా
యికా విశేషంబును దత్సఖసఖీభేదంబులును నాయికా
ప్రకరణంబు నన్నది సర్వంబును
జతుర్థాశ్వాసము.